ANDHRA JYOTI. VIJAYAWADA. Regd No. H 543

Date = 12-11-69

ఉదయం

★★ TELEPHONE : 4343

ఆంధ్రజ్యోతి
పవిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం
వారం వారం తప్పక చదవండి
★
పేజీలు : 64 వెల : 40 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు 121334

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. పై	పోస్టు ద్వారా రు.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా నెం. 334 విజయవాడ-2.

సంపుటి 10 :: సంచిక 129 | విజయవాడ, నవంబర్ 12, 1969 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

ప్రధానిపై క్రమశిక్షణచర్య పట్లు నిర్ణయం నేటికి వాయిదా

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశానంతరం శ్రీ పాటిల్ ప్రకటన

శ్రీమతి ఇందిరాగాంధితో తన చర్చలను నిజలింగప్ప సభ్యులకు వివరించినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 11—

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడిక్కడ శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన సమావేశమై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిపై క్రమశిక్షణ చర్య గైకొనే విషయమై నిర్ణయాన్ని రేపటికి వాయిదా వేశారు.

75 నిమిషాలపాటు జరిగిన ఈ సమావేశంలో ప్రధానితో తాను జరిపిన చర్చలను గురించి శ్రీ నిజలింగప్ప వివరించారు.

సమావేశానికి ముందుగా వెలుపలికి వచ్చిన శ్రీ ఎస్ కె పాటిలను వ్యతిరేకం వాదు చుట్టుముట్టారు.

ప్రధానిపై క్రమశిక్షణచర్య తదితర విషయాలపై వర్కింగ్ కమిటీ రేపు నిర్ణయం గైకొనగలదని శ్రీ పాటిల్ చెప్పారు.

కాంగ్రెసువర్కింగ్ కమిటీ రేపుఉదయం ఎని గంటలకు సమావేశం కాగలదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన అన్ని అంశాలను చర్చించినట్టు శ్రీ నిజలింగప్ప వ్యతిరేకవారితో చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిపై క్రమశిక్షణ చర్య గైకొనే విషయమై ఎదైనా నిర్ణయం గైకొన్నారా అని ప్రశ్నించగా "నన్ను ఎటి ప్రశ్నలు అడగవద్దు" అని శ్రీ నిజలింగప్ప బదులు చెప్పారు.

పార్టీలో సమైక్య పాటనకు ముఖ్యులకు తగు అవకాశమిచ్చే విధంగా పరిస్థితిని చక్కదిద్దే విధంగా పార్టీ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఇరువురు ప్రధానులతో చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు లంచ్ సమావేశం జరిపారు.

45 నిమిషాలు ఆలస్యంగా సమావేశం ప్రారంభం

శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన నేటి సాయంత్రం 4.00 గంటలకు ఇక్కడ ప్రారంభించవలసిన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం సభ్యులు సకాలంలో రానందువల్ల 45 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైనది.

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వి. వి. గుప్తా ఇక్కడకు 3.30 గంటలకు

ఎ. ఐ. సి. సి. కార్యాలయంవద్ద పోలీసు బందోబస్తు

న్యూఢిల్లీ నవంబర్ 11— శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం జరిగే జంతర్‌మంతర్ రోడ్డులోని ఎ ఐ సి సి కార్యాలయం చెలువల దావ్వాయి దళంతోసహా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆ రోడ్డుపై బళ్ళ రాకపోకలను కూడా నిరోధించారు.

"ఎప్పటి కెయ్యది నెయ్యమొ...."

"ఢిల్లీ ఎ.ఐ.సి.సి. సమావేశం కాంగ్రెసుకు, దేశానికి జవజీవాలివ్వగలదు"

—కాంగ్రెసు వాదులకు ప్రధాని వాగ్దానం

న్యూఢిల్లీ నవంబర్ 11—

నాల్గవ సాధారణ ఎన్నికలకు ముందే మార్పు నొల్లని యథా విధవాదులు దేశంలో అర్థికంగా బలమైన వర్గాలతో చేతులు కలిపి తనకు వ్యతిరేకంగా మోహరించి వున్నారని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నవంబర్ ఎనిమిదవతేదీన దేశంలోని కాంగ్రెస్ వాదులకు పంపిన ఒక సర్క్యులర్ లేఖలో చెప్పారు.

ఢిల్లీలో జరుగనున్న ఎ ఐ సి సి. సమావేశం కాంగ్రెస్‌నూ, దేశాన్నీ ముందుకు తీసుకుపోవడానికి తగ్గ జవ జీవాల్ని అందించగలదని కూడా ఆమె ఆ లేఖలో తెలియజేశారు.

ఆ లేఖలో ఆమె యింకా యిలా అన్నారు.

ఇటీవల కాంగ్రెసు సంస్థపై కొంత మంది కంట్రోలు సంపాదించాలన్న కోరిక మరీ బలపడింది

ఈ పోకడ ప్రధాన విధాన మార్పుల్ని ప్రతిమంది ఎదిమిక ప్రయోజనాలకోసం స్వీకరించకోసం. అసలు జీవనాన్ని కంట్రోలు చేయాలన్న వాంఛతో ముడిపడి వుంది.

మన దేశానికి స్వాతంత్ర్యం సంపాదించి పెట్టిన మన మహా జాతీయ సంస్థలో నవ సమాజాన్ని నిర్మిస్తానని హామీనిచ్చి నెలకొల్పబడిన కాంగ్రెస్ సంస్థలో చీలిక రావాలని నేను కోరడంలేదు. అయితే మా కాలాన్నా పని ఎద్దుతు మీద బక్కలను గొలి పెట్టి ఐక్యతనే నేను కోరుకుంటున్నాను. అలాగాకుండా, సోషలిజాన్ గూర్చి లోకికత్వాన్ని గూర్చి మాటలు చెప్పుతూ సమావేశాలలో మాటం వాటికి ఓటు చేస్తూ. మరోవైపు లౌకిక తత్వానికి (సెక్యులరిజం) సోషలిజానికి వ్యతిరేకులైన వారితో చేతులు కలపడం అ దిమ్మాలం కాంగ్రెసు పేర జరుగుతూ కాదు.

కాంగ్రెసు లోని ప్రజాస్వామిక శక్తులు పని చేయు కావాలా లేదా అన్నదే నేటి ప్రశ్నగా మారిక సమస్య అని శ్రీమతి గాంధి అన్నారు.

పార్టీ సంస్థలో నియమావళి సమస్య ప్రధానమే కావచ్చుగాని, అనేక త్యాగాలతో నిర్మించుకొన్న కాంగ్రెసు సంస్థను తమ ఇష్టమొచ్చినట్లు నడపడానికేనా అన్నది అంతకన్నా ప్రధాన సమస్య అని ఆమె అన్నారు.

సర్క్యులర్ లేఖ పూర్తి పాఠం

శ్రీమతి ఇందిరాగాంధి రాసిన సర్క్యులర్ పూర్తి పాఠం ఇలా వుంది

"నియమిత సహచరులకి,

"కాంగ్రెసులోను, దేశంలోను నేడొక సంక్షోభం ఏర్పడింది

ఇదేదో అకస్మాత్తుగా వచ్చి పడ్డ సంక్షోభం కాదు. చాలాకాలంగా అది నీడ కొంటూ వచ్చింది

(మిగతా 4వ పేజీలో)



కోస్తా జిల్లాలలో వరిపైరుకు పూర్తిగా దెబ్బ

పరిస్థితి పరిశీలనకు 19,20 తేదీలలో కేంద్రం నిపుణుల బృందం పర్యటన

తాత్కాలిక సహాయంగా రాష్ట్రప్రభుత్వంచే 50 లక్షల మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 11—

ఆంధ్ర కోస్తా జిల్లాలలో తుపాను మూలంగా సంభవించిన నష్టం పరిశీలించడానికి వివరాలు తెల్పడానికి కేంద్ర ప్రభుత్వ నిపుణుల బృందం ఈ నెల 19, 20 తేదీలలో తుపాను బాధిత ప్రాంతాలలో పర్యటించనున్నారు.

స్థానిక అధికారులు పంపిన ప్రాథమిక నివేదికలు మరి కొన్ని అవసరమని సమాచారం. బట్టి నిజాయితీగల రైతులకు వెంటనే సహాయం చేయడానికి వరినంట దాదాపు పూర్తిగా నీటి పాలైనట్లు శ్రీ తిమ్మారెడ్డి. కొట్టుకుపోయినట్టు తెలుస్తున్నది దానివల్ల చెప్పారు. తగినంతగా ఎరువులు సరఫరా చేస్తారని, ఋణసౌకర్యాలు కలిగిస్తారని ఆయన చెప్పారు

పశువుల వాక్సిన్ సప్లయి

పశువుల జబ్బులకు చికిత్స చేయడానికి అవసరమైన వాక్సిన్‌ను పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ పంపిస్తున్నారు తుపాను బాధిత ప్రాంతాలలో పర్యటించి, పశు నష్టం వివరాలను సేకరించడానికి ఆయన నేడు విజయవాడ బయలుదేరి వెళుతున్నారు.

మందుల సరఫరా

అంటు వ్యాధులుమంచి ప్రజలను రక్షించడానికి వీలుగా వైద్యశాఖ డైరెక్టరు మందులను కోస్తాజిల్లాలకు సరఫరా చేసున్నారు.

రోడ్ల మీద చెట్లు కూలడంద్వారా ఏర్పడిన అవరోధాలను తొలగించడానికి అవసరమైన సకల చర్యలను వెంటనే గైకొనాలని కలెక్టర్లకు, ఇతర అధికారులకు తెలియజేసినట్టు శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

చెరువులకు ఏర్పడిన గండ్లు గురించి వాటిని పూడ్చడానికి తీసుకోవలసిన చర్యలను గురించి మైనర్ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఇక్కడ జూపరింటెండెంట్ ఇంజనీర్‌తో చర్చలు జరుపుతారు.

విమానాలలో పడవల అన్వేషణ

బెస్తవారితోపాటు తుపాను వందిర్యంగా సముద్రంలో తప్పిపోయిన పడవల జాడ కనుగొనే నిమిత్తం ఆకాశంనుంచి గాలింపు జరపడానికి విమానాలు పంపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం రక్షణ శాఖను కోరినట్టు శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు. కొత్తపట్నం అవరోధాలను తొలగించడానికి రెండు పోలీసులను నియోగిస్తున్నట్టు ఆయన చెప్పారు.

కూలిపోయిన టెలిఫోన్ పోల్స్‌ను తిరిగి నిలబెట్టడానికి టెలిగ్రాఫ్ శాఖవారు ఇప్పటికే తీవ్రమైన కృషి చేస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో పని చేయడానికి తంతి తపాలాశాఖ డైరెక్టరు శ్రీ కాకినాడలో మకాం పెట్టి పనులు ప్రారంభించారు.

ఇక్కడ జిల్లా నుంచి కూలీలను రప్పించడం, తాను అన్నవే ఎని ప్రారంభించారు.

ఇళ్ళు పోగొట్టుకొన్నవారికి ధన సహాయం

ఇళ్ళు పోగొట్టుకొన్నవారికి ఒక్కొక్కరికి రెండు వందలరూపాయలు సహాయం అందజేయమన్నట్లు మంత్రి చెప్పారు.

రెవిన్యూబోర్డు సభ్యులు రెండో నుంచి తుపాను బాధిత ప్రాంతాలలో పర్యటన ప్రారంభిస్తారు. శ్రీ నిరంజనరావు కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలోను. శ్రీ వి. కె. రావు తూర్పుగోదావరి జిల్లాలోను. మేజర్ గుప్తస్వామి శ్రీకాకుళం జిల్లాలోను, బి జె నాయుడు విశాఖ జిల్లాలోను పర్యటన జరుపుతారు.

పంటలకు విపరీత నష్టం

పశ్చిమగోదావరిజిల్లాలో ఎనిమిది వేల ఎకరాలలో అంటే తొలుత వేసినట్టుమైనా యంత్రే నష్ట వివరాలు ఎంత దారుణంగా వుంటాయో అవగతమవుతుంది అని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు అదే విధంగా విశాఖజిల్లా అనకాపల్లి తాలూకాలో 24 వేల ఎకరాలలో పశ్చిమ గోదావరిజిల్లా తణుకు ప్రాంతంలో 30 వేల ఎకరాలలో చెరకు సమూలంగా నశించినది

విశాఖజిల్లాలో అనకాపల్లి నుంచి కృష్ణాజిల్లా నరసు వరకు, చెరకు, అరటినంట ఎక్కడా సరిగా నిలిచి లేదు. పూర్తిగా వేరుతో పైకి పోయివుంది. కొబ్బరి చెట్లకు సంభవించిన నష్టం బాగాను, ఎనుపు తొలకు కలిగిన నష్టం అల్పంగా వున్నది. అని శ్రీ తిమ్మారెడ్డి వివరించారు

శ్రీ పట్టాభిరామారావు ప్రకటన

మొన్నటి తుపాను తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు విపరీతమైన నష్టంకలిగ జేసినట్లు మాజీ మంత్రి శ్రీ ఎస్. వి. పి పట్టాభి రామారావు తెలియజేశారు.

తుపానువల్ల సంభవించిన, అధికారి, పరిశ్రమలకు జరిగిన నష్టం వాటిని పట్టి ఆయన చెప్పారు. మునిగిపోయిన గరికి గుడిసెలు ఎగిరిపోయినట్లు ఆయన చెప్పారు.

"అత్యధిక నష్టం సంభవించడం తప్పించుకున్న రైతులూ. కొట్టుకుపోయి ఒక్కడు కూడా లేదని చెబితే అతిశయోక్తి కాదేమో. పశువులు నష్టం విపరీతంగా వున్నది. విద్యుచ్ఛక్తి కిరోసిన్ రవాణా సౌకర్యాలు పూర్తిగా విచ్ఛిన్నమైనాయి. కొన్ని చోట్ల పోర్టువద్దకు తిరిగి పోవడం వల్ల సమాచార సంబంధాలు పునరుద్ధరించడం అంత తేలికైన పని కాదు అని ఆయన అన్నారు.

ఇళ్ళ మీద, పశువుల పాకల మీదగల టిన్నులు, ఏసెంట్ షీట్స్ గాలికి ఎగిరి దూరంగా పడిపోయినట్టు ఆయన చెప్పారు.

గతంలో 1953లో ఒకసారి, 1958లో ఒకసారి రెండు సార్లు తుపాను రావడం చూశాను. అయితే ఇంతటి తీవ్రమైన తుపాను. ఇంతటి విధ్వంసకరమైన తుపాను. ఇంతటి విధ్వంసకరమైన తుపాను. ఇంతటి విధ్వంసకరమైన తుపాను పోయిన వరకు చూడలేదు 1953లో గోదావరి పరిధిలవల్ల కొన్ని ప్రాంతాలకు మాత్రమే నష్టం జరిగింది. ఈ సారి రెండు జిల్లాలు పూర్తిగా నష్టపోయినవి" అని ఆయన వివరించారు.

ఉభయ గోదావరులలో జరిగిన నష్టం వివరాలను, అవసరమైన సహాయక చర్యలను గురించి ముఖ్యమంత్రికి తెలియజేసే నిమిత్తం శ్రీ పట్టాభి రామారావు నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్ళి వున్నందున ఆయన రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డిని కలుసుకుని మాటాడారు. రెవిన్యూ మంత్రి ఏర్పాటు చేసిన అధికారుల సమావేశానికి హాజరై నష్టం వివరాలను తెలియజేశారు.

వెంటనే సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని ఆయన కోరారు.

శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 11— ఆంధ్ర కోస్తా జిల్లాలలో తుపాను బాధితులకి గురి అయిన ప్రజలకు సహాయక చర్యలు అమలుజరిపే నిమిత్తం రాష్ట్రప్రభుత్వానికి తగిన సహాయం అందజేయవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి

(మిగతా 4 వ పేజీలో)

హంగరీ ప్రెసిడెంట్ ఢిల్లీ ఆగమనం

పాలం విమానాశ్రయంవద్ద ప్రధాని రాష్ట్రపతి ప్రభృతులచే ఘనస్వాగతం

ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు పెంపొందించాలని లోసోంజో ఆకాంక్ష

న్యూఢిల్లీ నవంబర్ 11—

భారత దేశంలో ఆరురోజులపాటు అధికార పర్యటన జరిపే నిమిత్తం నేడిక్కడకు వచ్చిన హంగరీ ప్రెసిడెంటు పాల్ లోసోంజికి అఖండ స్వాగతం లభించింది

మరి 27 మంది సభ్యులతో కలసి ఆ సోంజి పతీసమేతంగా ఒక హంగేరియన్ విమానంలో పాలం విమానాశ్రయంలో దిగారు.

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి. ఉప రాష్ట్రపతి శ్రీ జి ఎస్. పాఠక్. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి. ఆమె మంత్రివర్గ సహచరులు, పెక్కుమంది ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం చెప్పారు.

హంగరీ ప్రెసిడెంటుకు సాయుధ దళాల 21 మార్లు వీరంగులు వేల్చడం ద్వారా పాంప్రదాయక స్వాగతం ఇవ్వబడ్డాయి, జాతీయ గీతాలు ఆలాపించారు.

ఆయన త్రివిధ దళాలు సమర్పించిన గౌరవాభివందనం స్వీకరించారు.

హంగరీ ప్రెసిడెంటు, భారత రాష్ట్రపతి విమానాశ్రయంవద్ద చేసిన సంక్షిప్త ప్రసంగాలలో ఉభయ దేశాల మధ్య స్నేహ సంబంధాలు పెంపొందించడం గురించి చెప్పారు.

మాకు ఇక్కడి పుండగా ఉభయదేశాల మధ్య సహకారం పెంపొందించగల అవకాశాలు గురించి పరిశీలించగలనని ఆ సోంజి తెలియజేశారు.

శ్రీ దినేష్ సింగ్‌పై అభిశంసన తీర్మానం

శ్రీ ఎస్ ఎన్. ద్వివేది నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 11— రాజ్య వ్యవహారాలపై ఒకటి, జగజీవన్‌రామ్ రాజీనామా విషయంలో ఒకటి—రెండు తీర్మానాలను ఆ కనీస మిదుసటి సమావేశంలో ప్రకటించి సోషలిస్టు పార్టీ సభ్యులను శ్రీ ఎస్. ఎస్. ద్వివేది ప్రతిపాదించనున్నారు.

రాజ్య సమావేశం తీర్మానంలో శ్రీ దినేష్‌సింగ్‌ను అభిశంసించాలని ఆయన కోరారు. ఆత్మప్రయోజనాలను రక్షించడంలో విఫలమైనందుకు, మెజారిటీ విధానం కాపాడటంలో విఫలమైనందుకు శ్రీ దినేష్ సింగ్‌ను అభిశంసించాలని తీర్మానం కోరుతున్నది

రాజీనామా, పంచ దవన్నుకు సంబంధించిన స్టేట్‌మెంట్ దాటిన చేయడం విఫలమైన శ్రీ జగజీవన్‌రామ్ రాజీనామాను ఆమోదించడానికి గల యోగ్యతలను పోగొట్టుకున్నారని. అందువల్ల ఆయన రాజీనామా ఇవ్వాలని రెండవ తీర్మానంలో కోరారు.

1969 నవంబర్ 12 బుధవారం
శ్రీ విశ్వావసు సంవత్సర కార్తీక శుద్ధ తదియ
తదియ: రా॥ 8-07 జ్యేష్ఠ: సా॥ 3-49
వర్జ్యం: రా॥ 11-03 నుంచి 12-37 వరకు

1969 నవంబర్ 13 గురువారం
శ్రీవిశ్వావసు సంవత్సర కార్తీక శుద్ధ చవితి
చవితి: సా॥ 5-21 మూల: సా॥ 1-48
వర్జ్యం: సా॥ 12-20 నుంచి 1-48 వరకు
.. రా॥ 10-38 .. 12-06 ..

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

తుపాను దెబ్బ

ఈ సంవత్సరం పొడుగునా రాష్ట్రానికి ఏదో ఒక దెబ్బ తగులుతూనే వున్నది. మొత్తంపై ఈ ఏడాది రాష్ట్రానికి ఒక్కవాడైనా ప్రశాంతంగా, నిశ్చింతగా గడిచినట్టు లేదు. ఒక వంక రాజకీయంగా సంక్షోభం. మరొకవంక ప్రకృతి సంక్షోభం — ఈ రెండింటి మధ్య రాష్ట్ర ప్రజాజీవితం నలిగిపోయింది.

తుపాను లన్నవి అరుదుగా సంభవించే దుర్ఘటనలు. ఒకే ప్రాంతాన్ని స్వల్ప వ్యవధిలో అవి సాధారణంగా బాధించవు. అటువంటిది ఈ ఏడాదిలో ఆరు నెలల వ్యవధిలోనే రెండు సార్లు తుపాను కోస్తా జిల్లాలను విధ్వంసం చేసింది.

మొన్న 7వ తేదీనాటి తుపాను చూడండి. ప్రత్యక్షంగా దాని విజృంభణను అనుభవిస్తున్నప్పుడు అంతగా తెలియలేదు, కాని దాని ఉధృతి ఎంత తీవ్ర స్థాయికి వెళ్ళిందో ఆ తర్వాత ఒక్కొక్క చోటినుంచి వార్తలు వస్తున్నకొద్దీ అవగతమౌతున్నది. అది తీవ్ర నష్టమే కలగజేసివుంటుందని ఆనాడు అనిపించకపోలేదుగాని, అనుకున్నదానికంటె ఎన్నో రెట్లు ఎక్కువ నష్టం అది కలగజేసినట్టు ఇప్పుడు తెలుస్తున్నది.

ఎందుకంటే 7వ తేదీన తుపాను వీచింది కొన్ని గంటలసేపు మాత్రమే. ఆ కొద్ది సేపటిలోనే అది తన పూర్తి ప్రతాపాన్ని చూపించింది ముఖ్యంగా కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలపై అది విరుచుకుపడింది. లక్షలాది ఎకరాలలో వరి పైరు నాశనమైంది. చెరకు, అరటి నిమ్మ, కొబ్బరి మొదలైన తోటలెంతగానో ధ్వంసమైనాయి. పశ్చిమగోదావరి జిల్లాలో వరి పైర్లకు సంభవించిన నష్టం పది కోట్ల రూపాయల మేరకు వుండగలదని జిల్లా కలెక్టరు తెలియజేసినట్టు మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వెల్లడించారు. కాగా, మొత్తం అన్ని విధాల నష్టం ఆ ఒక్క జిల్లాలోనే నూరు కోట్ల వరకు వుండవచ్చునని మంత్రి శ్రీ పెరు మాళ్ళు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు ప్రకటించారు.

పంటలకు జరిగిన నష్టం ఒక ఎత్తు. జన నష్టం మరొక ఎత్తు. మొదట ఏ పది పన్నెండు మందితోనో తుపాను సరిపెట్టి వుంటుందని భావించడం జరిగింది గాని, ఒక్కొక్కరోజు గడుస్తున్నకొద్దీ భయానకవార్తలు వస్తున్నాయి. కొల్లేరువద్ద గల కొల్లేటికోట అనే గ్రామానికి గ్రామం తుడిచిపెట్టుకుపోయిందట. ఆ గ్రామంలోని మత్స్యకారులలో పెక్కుమంది దుర్మరణం పాలైనారు. ఇదే విధంగా వరద నీటిలో మునిగి కొందరు, ఇళ్ళు కూలిపోయి మరికొందరు మొత్తం మూడు నాలుగు జిల్లాలలోను 112 మంది వరకు దుర్మరణం చెందినట్టు అధికారులు చెబుతున్నారు. క్రిందటి మే నెల తుపానువలెనే ఈ సారి తుపానుకూడా సరిబలిని కోరినట్టున్నది. కాగా, ఇంకా ఎన్ని వేల మంది కొంపా గోడు, సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్నారో చెప్పలేము.

ఏమైనా రాష్ట్రానికి ఇవి చెడ్డ రోజులు. ఇంతటితోనైనా అవి అంతమైనట్టు ఆశించాలి. క్రిందటి నెలలో అతివృష్టికి, ఇప్పటి తుపానుకు అనేక విధాలుగా నష్టపోయిన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం సత్వర సహాయం అందించాలి వేరే రాచకార్యాలమీద ఢిల్లీ వెడుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్రం నుంచి సహాయానికి ప్రధాని ఇందిరా గాంధిని కోరగలనని చెప్పారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర నాయకత్వం దృష్టిగాని, అంతకంటె ముఖ్యంగా కేంద్ర నాయకత్వం దృష్టిగాని దేశప్రజల సమస్యలపై కించిత్తయినా పున్నట్టు కనబడడం లేదు. అందరి దృష్టి కాంగ్రెసులోని అంతస్సంక్షోభంపైనే లగ్నమైవుంది. రాజకీయాలలో తల మున్కలౌతున్న నాయకులకు ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలను పట్టించుకునేపాటి తీరిక వుంటుందా? ఉంటుందనే ఆశిస్తున్నాము.

చంద్రమండల యాత్ర చేయనున్న రెండవ జట్టు

వ్యోమనౌకను ఓం ప్రథమంగా 1969 జులైలో అపోలో-11 యాత్రలో చంద్రునిమీద దిగాడు. నడిచాడు. అంతకంటె సంక్లిష్టమైన అపోలో-12 యాత్ర నవంబరు 14 వ తేదీన ప్రారంభమౌతుంది. మొదటి చంద్రలోక యాత్రకంటె ఎక్కువ కాలం జరిగే ఈ యాత్రలో చంద్రోపరితలాన్ని ఎక్కువ వేళ పరిశీలించడం జరుగుతుంది. కొత్త భూప్రదేశాలను పరిశీలించడానికి యత్నం జరుగుతుంది.

అపోలో-12 లో యాత్రచేసే వ్యోమగాముల పేర్లు ఇవి: చార్లెస్ కాన్‌రాడ్ (జూనియర్) అపోలో 12 కమాండర్; రిచర్డ్ ఎఫ్. గార్డన్, (జూనియర్) కమాండ్ మాడ్యూల్ పైలట్ అలన్ ఎల్. బీన్, లూనార్ మాడ్యూల్ పైలట్.

ఈ ముగ్గురు నౌకాదళానికి చెందినవారే. 39 సంవత్సరాల కన్‌రాడ్, 40 సంవత్సరాల గార్డన్ కమాండర్లు హోదా గలవారు. 37సంవత్సరాల బీన్ లెఫ్టినెంట్ కమాండరు.

శారీరక లక్షణాలలో ఈ ముగ్గురి మధ్య పెద్ద తేడా లేదు. కాన్‌రాడ్ అయిదు అడుగుల ఆరున్నర అంగుళాల పొడవు, 138 పౌన్లు బరువు. గార్డన్ అయిదు అడుగుల ఏడు అంగుళాల పొడవు. 150 పౌన్ల బరువు. బీన్ వీరిద్దరికంటె కొంచెం పొడవు. అయిదు అడుగుల తొమ్మిదిన్నర అంగుళాలు-155 పౌన్ల బరువు

ఏడు ముగ్గురు అనుభవం గడించిన మంచి వైమానికులు. వారిలో ఒక్కొక్కరు 4000గంటలు విమానాలు-ముఖ్యంగా జెట్ విమానాలు నడిపారు. వీరిలో ఇద్దరు ఇంతకు ముందే వ్యోమయాత్రలు చేశారు.



అపోలో - 12 యాత్రికులు చార్లెస్ కాన్‌రాడ్, రిచర్డ్ గోర్డన్, అలాన్ బీన్

కమాండర్ కాన్‌రాడ్

అమెరికన్ వ్యోమగాముల్లోకెల్లా కాన్‌రాడ్‌కి చిన్నతనం నుంచి విమానాలు నడపడం అన్న విశేషాసక్తి ఇన్నది. మొదటి ప్రపంచ యుద్ధంలో పైలటుగా పని చేసిన తండ్రి కొడుకుని ప్రోత్సహించాడు.

కమాండర్ కాన్‌రాడ్ 1950జూన్ రెండవ తేదీన ఫిలాడెల్ఫియా (పెన్సిల్వేనియా)లో జన్మించాడు. హార్వర్డ్ (పెన్సిల్వేనియా) న్యూ లెబనాన్ (న్యూయార్క్)లలో ప్రాథమిక పాఠశాలవిద్యను పూర్తి చేశాడు. 1953లో ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ ఏరోనాటికల్ ఇంజనీరింగులో బి. ఎస్. డిగ్రీ పొందాడు.

1953లో అమెరికానౌకాదళంలో చేరాడు. నౌకాదళ వైమానికుడయాడు. నేవీ టెస్టుపైలట్ స్కూలులో శిక్షణ పొందాడు. టెస్టు పైలట్‌గాను. ఎయిర్ శిక్షకుడుగాను 4000 పైగా విమానాలు నడిపాడు.

జాతీయ విమాన వ్యోమనౌకోన్నత నివయాల సంస్థ (నాసా) 1962 సెప్టెంబరు కాన్‌రాడ్‌ను నాసా గామిగా ఎన్నిక చేసింది.

1965 ఆగస్టు ఎనిమిదోజూన జెమినీ-5 యాత్రలో కాన్‌రాడ్ పైలట్‌గా ప్రయాణంచేశాడు. కమాండ్ పైలట్ కూపర్, ఈయన కలిసి ఆగస్టు 21వ తేదీ భూప్రదక్షిణ కక్ష్యలో ప్రవేశించి, అంతరిక్షంలో 190 గంటలు 56 నిముషాల కొత్త రికార్డు స్థాపించారు. వీరు120 భూ ప్రదక్షిణాలలో మొత్తం 3,12,993 మైళ్ళు ప్రయాణంచేసి ఆగస్టు 29వ తేదీన భూమికి దిగి వచ్చారు.

1966 సెప్టెంబరు 12వ తేదీన కాన్‌రాడ్ కమాండ్ పైలట్‌గా జెమినీ-11 యాత్రలో మూడు రోజుల పాటు 44 భూ ప్రదక్షిణాలు చేశాడు. ఈ యాత్రలో వీరు అంతకు ముందు ప్రయోగించిన ఎజీనా రాకెట్‌తో జెమినీ-11 నౌకను లంకెవేశారు, పైలట్ రిచర్డ్ గార్డన్ రెండు పాడ్లు జెమినీ మండపం వెలుపలికి వచ్చి వ్యోమ విహారం చేస్తూండగా, జెమినీ నౌకను కాన్‌రాడ్ కంట్రోలు చేస్తూ నడిపించాడు. తొలి సారిగా పూర్తి ఆటోమాటిక్ కంప్యూటర్ రీ-ఎంట్రీని ఈ యాత్రలోనే నిర్వహించారిగాడు.

రిచర్డ్ ఎఫ్. గార్డన్

తరి కార్యక్రమాన్ని జెమినీ-11 యాత్రలో కాన్‌రాడ్‌తో కలిసి ప్రయాణం చేసిన కమాండ్ మాడ్యూల్ పైలట్ రిచర్డ్ ఎఫ్. గార్డన్ 1929 అక్టోబరు బారన్ లేకీస్ పేయాటిక్ (వాషింగ్టన్ రాష్ట్రం)లో జన్మించాడు. పూర్వీలో (వాషింగ్టన్) లోని సెకండరీ స్కూలులో ఎన్నో దులైన తరువాత వాషింగ్టన్ యూనివర్సిటీలో చేరి 1951లో కెమిస్ట్రీలో బి. ఎస్. డిగ్రీ సంపాదించాడు.

అదే సంవత్సరంలో ఈయన అమెరికా నౌకాదళంలో చేరి అరి వెస్ట్ ఫయిట్ స్కూలు, నేవీ టెస్ట్ పైలట్ స్కూలులో పదర్శదుడైనారు. తరువాత మిరామార్ (కాలిఫోర్నియా)లోని నేవల్ ఏవియేషన్ స్టేషన్‌లో టెస్టర్ ఫ్యాక్టరీలో విధులు నిర్వహించారు. ఈయన 3 700 గంటలు పైగా విమానాలు నడిపారు. ఇందులో 3 000 గంటలు జెట్ విమానాలు నడిపాడు.

ఏవియేటర్‌గా గార్డన్ సాధించిన విజయాలు పరిశీలించి ఈయన వ్యోమగామి అభ్యర్థులు పోటీలో నెగ్గి ఎన్నికైనారు. 1961 మేలో లాస్ ఏంజెలెస్‌లో జరిగిన పోటీలో గంటకు 863.74 మైళ్ళ వేగంతో విమానం నడిపి కొత్త రికార్డు సృష్టించి బెండిక్స్ ట్రాఫీ గెలుచుకొన్నారు.

1963 అక్టోబరులో మూడవ జట్టు వ్యోమగాములు ఎన్నికకు జరిగిన పోటీలో నాసా కమాండర్ గార్డన్ వ్యోమగామిగా నియమించినప్పుడు ఈయన మెంటేరీ (కాలిఫోర్నియా)లోని అమెరికా నౌకాదళ పోస్టుగ్రాడ్యుయేట్ స్కూలులో తరువుతున్నారు. ఈయన రెండు సార్లు వ్యోమ యాత్రలలో వ్యోమ నౌక నుంచి బయటికివచ్చి అంతరిక్షంలో నడిచారు. ఎజీనా రాకెట్‌కు టెథర్ (పట్టు) తగిలించడం, దాని వెలుపల అమర్చిన స్కూక్రియర్ ఎమర్జన్సీ ఎక్స్‌పెరిమెంట్ పేటికను ఊడదీసి తీసుకురావడం వంటి పనులు చేశారు. ఈ యాత్రలోనే గార్డన్, కాన్‌రాడ్ కలిసి అంతరిక్షంలో 850 మైళ్ళు ఎత్తుకు వెళ్ళి కొత్త రికార్డు స్థాపించారు.

గార్డన్ సతీమణి బర్బారా జె పీర్స్ (పియాటిర్). ఈ దంపతులకు అరుగురు పిల్లలు. హ్యూస్టన్‌లోని అమెరికా మానవ వ్యోమయాత్రా కేంద్రం వద్ద వీరు నివసిస్తున్నారు.

అలన్ ఎల్. బీన్

అపోలో-12 లో మూడవ యాత్రికుడు లెఫ్టినెంట్ కమాండర్ అలన్ ఎల్. బీన్ తొలిసారిగా వ్యోమయాత్ర చేస్తున్నాడు. 1932 మార్చి 15 వ తేదీన వీరు (టెక్సాస్)లో జనించి ఫోర్ట్‌వర్త్ (టెక్సాస్)లో పెక్కండరీ స్కూలు విద్యాభ్యాసం. టెక్సాస్ యూనివర్సిటీనుంచి 1955లో ఏరోనాటికల్ ఇంజనీరింగులో బి. ఎస్. డిగ్రీ పొందడం జరిగింది.

టెక్సాస్ యూనివర్సిటీ నేవీ రిజర్వ్ ఆఫీసర్ శిక్షణ దళం పట్టుదల గ్రాడ్యుయేషన్ అనంతరం నౌకాదళంలో చేరాడు. పైమానిక శిక్షణానంతరం జాక్సన్‌విల్ (ఫ్లారిడా)లోని నేవల్ ఏర్ స్టేషన్ ఆటాక్ స్క్వాడ్రన్‌లో వాణిజ్యపాటు పనిచేశాడు.

తరువాత బీన్ పెటక్సెంట్ (మేరీలాండ్)లోని నేవీ టెస్ట్ పైలట్ స్కూలుకు హాజరైనాడు. ఈ స్కూలులో పదర్శదుడైన తరువాత పెటెక్సెంట్ నావెల్ ఏర్ స్టేషన్‌లో టెస్ట్ పైలట్‌గా పనియుకుతైనాడు అక్కడ అన్ని రకాల జెట్ హెలికాప్టరు రకాల్ని సమానాలను నడిపాడు. నౌకా దళంలో ఉపయోగించు కోవడానికి విమానాల పాటవాన్ని విస్తరించే నిమిత్తం ఈయన వాటిని నడిపాడు. వీరు నౌకా దళంలో ఉండగా 27 రకాల విమానాలను 3500 గంటలకుపైగా నడిపాడు. ఇందులో 3000 గంటలు జెట్ విమానాలను నడిపాడు.

1963 అక్టోబరులో నాసా అయనను వ్యోమగామిగా ఎన్నికచేసింది. జెమినీ-10 యాత్రకు రిజర్వ్ పైలట్‌గా ఆయనను నియమించారు. అపోలో-8 యాత్రలోకూడా ఈయనను లూనార్ మాడ్యూల్ రిజర్వ్ పైలట్‌గా నియమించారు.

వీరి భార్య నూర్సోర్డేర్ (డలాస్) వీరికి ఇద్దరు పిల్లలు. హ్యూస్టన్‌లోని మానవ వ్యోమయాత్రా కేంద్రవద్ద నివసిస్తున్నారు.

జలప్రళయానికి లోనైన కొల్లేటికోట గ్రామం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 11— కొల్లేటికోట దుర్గతులనే అక్కడి ప్రజల జీవన విధానంకూడా విషాదపూరితమైనదే, విశిష్టమైనటిది.

కొల్లేటికోట గొప్ప జలదుర్గం. ఈదుర్గం చుట్టు 160 రాజహస్తాల పొడవు ఏడు విలువుల లోతు. అడుమెళ్ళ చుట్టుకొంత కలిగిన అగడ వుండేవట కొదగోడలు 40 హస్తాల ఎత్తుగా వుండేవట. అవన్నీ మట్టికొట్టుకుపోగా ఇప్పుడు మనుషులు నడవడం కొట్టుకుపోతున్నారు.

రెండు పుంజీల కానవంలో దానిని కొనువిడుగా వ్యవహరించారు. "నరసీపురం". "ఎర్రనీపురం" అని కూడా దీనిని పిలిచేవారట అందేవాయని కైకలూరు కానవంలో "కృష్ణా-గోదావరి సంగమదేవ పుష్కరిణి" అని దీనిని అభివర్ణించారు.

పూర్వం ఒరిస్సా రాజుల పరిపాలనలో కొంత కాలం వున్న ఈ కొల్లేటికోట ప్రాంతంలోని ప్రజలకు ఉత్తమ నాగరికత, ఉన్నత సంస్కృతి నేటి వరకు దక్కలేదు.

ఈ కొల్లేటి కోటను తమ హస్తగతం చేసికోవడానికి శత్రురాజులు చిగురుకోటవద్ద ముట్టడించడం. ఒక సైన్యాధికారి ఇందు కొపమై కొల్లాను త్రవించి, గండికొట్టిందడం, పేరంటాలు కనుమ ఏర్పడడం అది వేరే గాథ, తెలుగు వీరుడు ఇక్కడ కొంత కాలం స్వతంత్రుడై పాలనచేశాడు, కాకతి గణపతిరాజు దండనాథుడు ఇందులూరి సోమయ్య మనుమడు రుద్రమదేవుడు సుల్తానులు దండెత్తి వచ్చినపుడు ఈ కోటనుకాపాడి, దీని విధులాంతరుతయాయి. 633 నుంచి 93 వరకు పరిపాలించిన జయసింహుని నౌకలు కొల్లేరులో విహరించినట్టు హ్యూయన్ త్సాంగ్ వ్రాశాడు.

అరవశతాబ్దాల ప్రసిద్ధ బౌద్ధ నందితుడు దిఙ్నాగాచార్యుడు ఇక్కడ అయిదంతస్తుల విహారంలో విహరించి బౌద్ధాన్ని వ్యాప్తి చేశాడు. పమ్మెం దామరం వైకుంఠం గల ఆ మహానగరం ఈనాడు ఆనవాళ్ళ వాహిని (కొల్ల + ఏరు = కొల్లేరు) గానే మరి మిగిలిపోయింది. దండి మహాకవి ఈ కొల్లేటిని గురించి వర్ణించాడు. ఉత్తర రామాయణంలో, యజుర్వేదం 1-1-30.19. 20 మంత్రాలలో దీని ప్రస్తావన వున్నది. పెద్దింట్లమ్మ గుడివద్ద నేటికీ ప్రతిమాడు పెద్దఅట్టల తాతర జరుగుతూ వుంటుంది.

కొల్లేరు

ఇటీవల కొల్లేరు పరమ్మను పదిలోపం చిన రాష్ట్రజలు దీని గర్భంలో అనేక అవిలాలు, పనుగుపదార్థాలు కలవన్నారు. సుమారు ముప్పదిమూడు పిల్లగల ఈ కొల్లేరు ప్రాంతం రొయ్యలకు పుట్టిల్లు. సుమారు పదబది రకాల పక్షులు ఇక్కడ బుకుపుకు ఆధారంగా జీవిస్తాయి. పాలిక రకాం చానలు ఇక్కడ దొరకుతాయి.

ప్రకృతి సృష్టించిన సహజసిద్ధమయిన ఈ కొల్లేరు కృష్ణా-గోదావరి డెల్టాల మధ్య కృష్ణ-ఏలూరుకాల్వ, గోదావరి ఏలూరుకాల్వ కలిసేచోట ఏలూరుకాల్వకు, బంగాళాఖాతానికి మధ్యలో వున్నది. కొల్లేటి విస్తీర్ణం సుమారు 260 చదరపుమైళ్ళు. ఏలూరు, కాదేపల్లిగూడెం, ధీపవరం, గుడివాడ, కైకలూరు తాలూకాకుచెందిన 97గ్రామాలు వున్నాయి.

జల ప్రళయం

కైకలూరు, మోటూరు, పెదపాడు, వాకలూరు, మొండితోడేరు, పిడ్డావురం, కొక్కిలేరు వంటిచోటూరు. వై.వి. వెంకయ్య (డెయిర్లు, బుడమేరు, తిమ్మిలేరు రామిలేరు, గుండేరులు, ఎర్ర కాల్వలని కొంతసేపు వచ్చి ఈ కొల్లేటి సరసులో పడుతుంది సుమారు 63.86 కొంత పునవు ఉరుగుల నీరు పడుతుంది. ఈ నీరంతా బంగాళాఖాతంలో కలవడానికి ఏకైక మార్గం ఒక్క ఉప్పుటేరే. వంకర టింకరలుగా, పాము పెరికలు తిరిగే ఈ ఉప్పుటేరు పొడవు 21 మైళ్ళు. కొల్లేటి నీటి ప్రవాహంపాలిన 251 చేల క్యూసెక్కులు కాగా, ఉప్పుటేరు ప్రవాహశక్తి పది వేల క్యూసెక్కులు మాత్రమే. అంటే ఒక్క రోజులో వచ్చే వరదనీరు సముద్రంలోకి వెళ్ళడానికి సుమారు 18 రోజులు పడుతుంది.

1925, 49 56, 68, 64 సెప్టెంబరు 27, 28, 29వ తేదీలలో, 1967 మే. అక్టోబరులలో వచ్చిన వరదలు, తుపానులతో ఈ ప్రాంతం పూర్తిగా మునిగిపోయింది. 1951 నుంచి 55 వరకు ఇక్కడ జరిగిన మొత్తం నష్టం దు 33 మిలియన్లు. జన నష్టం వేయికి మించి.

కొల్లేటి భూములను ఇంతవరకు పట్టు త్వం సర్వే చేయనేలేదు. 1940 కి పూర్వం శ్రీ వంతు భూమిలో అసలు వ్యవసాయమే ఉండేది కాదు.

జీవనం

ఇక్కడ సగటు జనాభా దాలా తక్కువ. అక్కడక్కడ మెరక దిబ్బలమీద చిన్న చిన్న ఇండ్లు కట్టుకొని నివసిస్తారు. వీరిలో ఎక్కువమంది పడ్డీలు, హరిజనులు. వీరి ప్రధానవృత్తి చేపలను పిట్టలను పట్టి అమ్మడం, ఇప్పుడిప్పుడే సహకార వ్యవసాయంపట్ల వీరు ఆసక్తి కనపరుస్తున్నారు. వీరుఅన్నివిధాల వెనుకబడి వున్నారు. అంతకంటె ఒక్కొక్కపేదకో ఒక్కొక్కరూపు వెలుస్తూ వుంటుంది. దొనెలమీద వీరి జీవనం ఎక్కువ కాలం గడుస్తుంది. ఇక్కడ రాత్రనే ఉరుస్తారు. మరిపి పొలం చేసుకొనవలెనంటే సుమారు నాలుగు గంటలు పడుతుంది. వీరికి త్రాగడానికి మంచినీరులేదా దొరకదు.

కనాలు వరంవరగా వచ్చినపుడు అనే సుబాలవుతాయి ఇలా జరిగినప్పుడల్లానే ఇక్కడి ప్రజల జీవిస్తూ వుంటారు. లేకుంటే ఒక్కరోజయినా అక్కడ మరి వుండలేరు! ఇక్కడి ప్రజల ఉద్యోగ, కార్యాలలో వివిధంచేది వి స్వ హ

కాంగ్రెసు పార్టీలో సామరస్య సాధనకు వివిధ ప్రతిపాదనలు

న్యూఢిల్లీ, నవంబర్ 11— కాంగ్రెసు పార్టీలో రెండు వర్గాలమధ్య సామరస్యాన్ని సాధించడానికి పెక్కు మార్గాలు చేయబడుతున్నాయి. వాటిలో ప్రధాని అనుయాయులు చేయబడ్డ ప్రతిపాదన ఒకటి. రాష్ట్రపతి పదవి విషయాలపై, కార్యక్రమాలపై విభేదాలను పరిష్కరించడానికి మొత్తం 21 మంది సభ్యులతో కాంగ్రెసు వర్కింగ్ కమిటీని సమావేశపరిచవలసి వుంటుంది.

ఈ ప్రతిపాదనకు ప్రత్యామ్నాయంగా రెండవ వర్గం చేసిన సూచన కూడా కలదు. దాని ప్రకారం ఇరువర్గాల తరపున ముగ్గురు చొప్పున సభ్యులతో ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుల సమావేశం జరగవలసి వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. లింగయ్య సమగ్రమైన వర్కింగ్ కమిటీ సమావేశపరచాలన్న సూచన గురించి సీనియర్ సభ్యులతో చర్చలు జరిపారు. శ్రీ భగవతి ఎ. బి. సి. సి. సమావేశానికి పంపిన రిక్విజిషన్‌మీద సంతకం చేయబడు

ఒరిస్సా కాంగ్రెసువాదుల రాజీ ప్రతిపాదన

శ్రీ భవాని పట్నాయక్ నాయకత్వాన ముగ్గురు ఒరిస్సా కాంగ్రెసువాదులు తమ రాజీ ప్రతిపాదన గురించి అధ్యక్షులతో సంప్రతింపులు జరిపారు. నవంబరు 13 వ తేదీన జరగనున్న పార్లమెంటరీ పార్టీ సమావేశంతో పాటే అన్ని రాష్ట్ర సమావేశాలను నాయిదావేసి, గుజరాత్‌లో జరగవున్న ఎ. ఐ. సి. సి. సమావేశంలో శ్రీ నిజలింగప్ప పార్టీముందు విశ్వాస ప్రకటన కోరాలని వారు ప్రతిపాదించారు.

శ్రీ చంద్రశేఖర్ వ్యాఖ్య

యంగ్‌టర్క్స్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ కాంతి ప్రతిపాదనలపై వ్యాఖ్యానం చేస్తూ విలేకరులతో ఇలా చెప్పారు:

"కాంగ్రెసు పార్టీలో రెండువర్గాలు అర్థిక, రాజకీయ సమస్యలపై ఒకే దృక్పథాన్ని అంగీకరించినంతవరకు రాజీ అసంభవం. అలా కాకుండా జరిగే రాజీ అతుకుల బొంత వంటిది కాగలదు. అది చిరకాలం నిలవజాలదు"

అపోలో 12—యాత్ర టెలివిజన్ ప్రదర్శన

51 దేశాలు పాల్గొంటాయట

న్యూయార్క్, నవంబర్ 11— మనిషి చంద్రమండలానికి చేసే రెండవ ప్రయాణాన్ని అపోలో-12 యాత్రను 51 దేశాలు టెలివిజన్‌లో ప్రదర్శించనున్నాయి. టెలివిజన్ చిత్రాలు రంగులో వుంటాయి.

అపోలో -11 యాత్రను 39 దేశాలు మాత్రమే టెలివిజన్‌లో ప్రదర్శించాయి. ఉపగ్రహ సమాచార కేంద్రాల్లో ఈ అవకాశం కలుగుతున్నది.

రోదసీ యాత్రికులు చార్లెస్ కాన్‌రాడ్ జూనియర్, అలన్ బీన్, రిచర్డ్ గోర్డన్ జూనియర్‌లతో చంద్రమండలానికి బయలుదేరే రోదసీ నౌక చంద్రగోళం చేరడానికి అయిదు రోజులు పడుతుంది. కాన్‌రాడ్, బీన్ నవంబర్ 19వ తేదీన చంద్రమండలంపై కాలు మోపుతారు.

కేరళ ప్రదేశ్ యువజన కాంగ్రెస్

జనరల్‌బాడీ సమావేశం నుంచి అయిదుగురి వాకౌట్

కొచ్చిన్, నవంబర్ 11— కాంగ్రెసు పార్టీ సంక్షోభం గురించి చర్చించడానికి ఏర్పాటుచేసిన ప్రదేశ్ యువజన కాంగ్రెసు సర్వసభ్య సమావేశం నుంచి ఎన్నికైన, కొజికోడ్ జిల్లాకు చెందిన అయిదుగురు ప్రతినిధులు వాకౌట్ చేశారు.

అధికార తీర్మానానికి వ్యతిరేకంగా వాకౌట్ చేశారు.

ప్రధానిని బలపరచవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార తీర్మానంలో పేర్కొన్నారు.

ఏ ఏ సి. అధ్యక్షుడైన యువజనకాంగ్రెస్ వ్యవహరించడంపట్ల వుంటుందని, అంతేకాని ప్రదేశ్ కాంగ్రెసుకు విధానాల విషయంలో సూచనలుచేసే అధికారం లేదని వాకౌట్ చేసినవారు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ హితేంద్రదేశాయ్

అహమ్మదాబాద్, నవంబర్ 11— గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనే నిమిత్తం నేటి ఉదయం ఇక్కడి నుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు.

మనరాజకీయాలు

కీలక దీపావళి కాంగ్రెస్

మొన్న మా కుర్రాడు వచ్చి ఇంటిలేని కాటాకు టపాకాయలన్నీ ఓ మూలపెట్టి ఇవి గాంధీ టపాకాయలన్నాడు. గాంధీ టపాకాయలేమిటా అంటే ఇవి వత్తులు లేకుండా అందుకని ప్రేలవు. అహింసాయుత టపాకాయలివి. అందుకని గాంధీ టపాకాయలన్నాడు అన్నాడు అపోః గాంధి సిద్ధాంతాలు వత్తులులేని టపాకాయలు బాబు గదా— యిప్పుడీ దేశానికి పనికిరావని యీ బాబ్బాబని చిన్నవాడు బాగా గ్రహించాడే అని చిన్నబుచ్చుకున్నాము.

ఇందిరా గాంధీ చిచ్చుబుడ్లు

ఇవి ఇందిరా గాంధి చిచ్చుబుడ్లు అన్నాడు. ఓటి పెరిగిందన్నాము. మందుగా దిట్టంది మూతిబిగ్గర ఎటాస్ పెట్టాడన్నాడు. గదిలో పెరిగించే పనికి టాపు దిద్దరిల్లిపోయింది. కాని కొంచెంసేపు తోడుగా పెరిగి అడుగు ధామ్మని బద్దలయిపోయింది. మరీ అంత ఫోర్సుగా పెరగబూడదు. అంటంటి తాసిగా ఎక్కువసేపు కాలాలి అన్నప్పేను పరే ఇవి చూడండి అన్నాడు. అని మతాబులు—

నిజలింగప్ప మతాబులు

మతాబులు చూసేదేమిటన్నాను. ఇవి నిజలింగప్ప మతాబులు అని ఓటి పెరిగించి చూపించాడు. అమాంతం ముగ్గు ఎక్కువయి నట్లుంది. ఇంతకా పొగ- వుండాలే ఓముద్ద పెరుగుతూ తెల్లగా యివతలకొచ్చి పడతాం—పొగ తగి ఎన్నుకు వెలుతురొస్తుందా అని కాసుకు కూర్చొనవలసి వచ్చింది. ఇంతలో అవసం. ముగూ కలిసి కాంగ్రెస్‌లో క్రమశిక్షణకోసం కవాతులు ఎక్కువైనట్లు ఎక్కువై పిండుకు మతాదాలు తెల్లగా స్వల్పంగా వెళగలేదు. అలా వెలక్కపోవటానికి అవకాశం వారే వాటు కారణమన్నాడు. పిలాలు. అవకాశం పార్టీ వాళ్ళేనన్నా అన్నాను. ఈ దీపావళికి పిల్లలంతా రెండుముక్కలుగా విడిపోయి కాంగ్రెస్‌లు అయిపోతున్నవన్నాడు. ఇందిరా పార్టీ నిజలింగప్ప పార్టీ అని పిల్లలంతా దాణపంతా ఎవరికి వారు తయారుచేసుకుని ఒకొక్కటు లేపడి కొట్టడానికి సిద్ధంగా వున్నారన్న మాట! అహా దేశ రాజకీయాలు దాణపంతా దగ్గరిక్కొచ్చాయన్నమాట అనుకున్నాను నేను.

ఈ దాణపంతా ముందేసుకుని తినేస్తాం, ఉగ్రవాదులు అన్న ఉగ్రవాదులు అని దెబ్బలాడుకోవడం వుండేవరికి మనసులో మెచ్చుకున్నాను.

రాత్రి సీమటపాకాయల్ని దిద్దుకోవటానికి కాల్చాడు. ఇవి బాగానే ప్రేలాయన్నా. పదేపదేలుకున్నాడు యివి పోటీ కాంగ్రెస్‌లో ఇందిరాగాంధిగారిచేతుల్లో తిన్న తిర్నాళ్లాలటివి. ఇవి ప్రేలక మరింకేమట ప్రేలాయి అన్నాడు ఖర్చాన్న.

తరువాత అవుటు ప్రేల్చాడు. అవుటుగప్పా పార్టీవారిదట. అందులో ఒకటి శ్రీ నుజలింగప్ప. ఫకరుద్దీన్ అలీ అహమ్మద్‌లను వర్కింగ్ కమిటీకొంది తొలగించిన తర్వాతకు చిహ్నాంట. ఆ అవుటు ధామ్మని అవతల పార్టీవారి గుండె దద్దరిలేలా ప్రేలింది. అంతకుముందే అడి వెళ్ళిపోయాడు (అది పార్లమెంటరీ పార్టీకి మరో విక్రమం ఇందిరా గాంధి తొలగించిన నలుగురు కేంద్ర మంత్రులకు చిన్నాంగా వాడుగు జువ్వల్ని ఆకాశంలో వదిలాడు. అందరు మిడిలెత్తి చూశారు. గప్పా పార్టీవాడు ఇందిరా కాంగ్రెసువాడు గొప్పగా వంతకాలు చేసిన దిక్కిజివన్ తీర్మానాన్ని అవసవ్యంగా వుంచి ఎదంచేత్తో ప్రేసినాడేమరొక అవుటును దాన్ని పేలించాడు. ఈ అవుటు అప్పుడుకు అడి వెళ్ళిపోయారి పార్టీలో అందిట్ల బెరిలేదు. అడి వెళ్ళిపోయారు అయి ఎట్లన ఇందిరాగాంధిగారికి మూడేళ్ళన్నాయి అన్నారు మళ్ళీ లెక్క పెట్టి.

అప్పుడు కొంచెంసేపు నేలపాకాయలు వేళాకోళం కాటాకు పటాసులు ఉభయవర్గాల వాడు కాల్చుకున్నాడు. అవి పోకాజ నోటీసులనూ దూషణభూషణ తిరస్కారాదులన్నిటిని కలిగిన కాటాకు టపాకాయల పందిలా పేలి ప్రజలు చి తగిలింది అనిపించారు.

అ

నరసాపురం తాలూకాలో 25 మంది దుర్మరణం

తూర్పుతాళ్ళ. ఉప్పుకొటారును కెరటాలు ముంచెత్తగా, కోటి రూపాయలకు పైగా ఆస్తి నష్టం

వేలసంఖ్యలో పశువులు చనిపోయినట్టు కూడా వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసాపురం. నవంబర్ 11—

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం తాలూకాలో తుపానుదెబ్బకు 25 మంది మృతిచెందగా, 25 కోట్ల రూపాయల ఆస్తిపాస్తులకు నష్టం వాటిల్లినది. చేలాది సంఖ్యలో పశువులు మరణించాయి తూర్పుతాళ్ళకు చెందిన ఉప్పుకొటారం కొట్టుకుపోగా కోటికిపైగా నష్టం వాటిల్లింది.

కొబ్బరి, అరటి, తమలపాకులు సర్వతోటలు సూటికి నూరు పాళ్ళు నాశనమయ్యాయి. యాభై శాతం వరి పంట. 75 శాతం చెరకు తోటలు తుపాను ఉధృతానికి లోనయ్యాయి.

మత్స్య పారిశ్రామికుల అష్టకష్టాలు

సముద్ర తీరాన 25 గ్రామాలలో నివశించే సుమారు 20 వేల మంది మత్స్య పారిశ్రామికులు వలలు, వలలు గంపాలు అయ్యాయి. పూరి గుడిసెలు గాలి ఉధృతానికి ఎగిరిపోయాయి.

నరసాపురం, దుప్పుంబాడా, సీతారాంపురం, మొగల్తూరు, పిడుగులాపు, ఖగేశ్వరం, దిగమర్రు, పాంకొల్లు, జీర్నూరు, మల్లవరం, అడంబ, మేమువరం, పెనుమర్రు తదితరాలు, చింతవర్రు, కొదేరు, బాపర్రు, రాయపాలెం (గ్రామాలలో) చేపల పారిశ్రామికులకు చెందిన అనేకవుగ్గాలు విరిగి పోవడం వల్ల లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. ఏడు లక్షల రూపాయల విలువైన నూలు చెడిపోయింది.

సముద్ర తీరంవల్ల వేలమందీవి, తుమ్మలపుగుపాలెం, తూర్పుతాళ్ళు, పేడుపాలెం గ్రామాలలో సుమారు 40 వేల పశువులు మరణించినట్టు వార్తలు అందాయి.

తూర్పుతాళ్ళ గ్రామంలోనే కోటి రూపాయలు విలువచేసే ఉప్పు, 40 వేల విలువచేసే నైలాన్ వలలు సముద్ర తీరానికి కొట్టుకుపోయాయని అన్నారు.

ఎగిరిపోయిన ఇళ్ళు

తూర్పుతాళ్ళు, లింగనపోయినపర, వేమలీవీ, సంతలీవీ, తుమ్మలపుగుపాలెం గ్రామాలలో తాటాకు ఇళ్ళు ఎగిరిపోయాయి. పెంకుటిళ్ళునేలమట్టమయ్యాయి.

ఈ నెల ఏడవ తేదీ ఉదయం నుంచి గంటకు సుమారు 60 కిలోమీటర్ల వైపుదిశగా తీవ్రంగా తాలూకా అంతటా గాలివీచింది. 102 మిల్లీమీటర్ల వర్షం పడింది.

నరసాపురంలో అయిదుగురు, పేడుపాలెంలో అయిదుగురు, వేమలీవీలో అయిదుగురు, మరి ఇతర గ్రామాలలో పది మంది దుర్మరణానికి పాలయ్యారు.

నరసాపురం

40 వేల జనాభా కలిగిన నరసాపురం పురపాలక సంఘానికి ఎదిలక్షల రూపాయల విలువైన ఆస్తికి నష్టం వాటిల్లిందని మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు తెలియచేశారు.

పట్టణంలో సుమారు 20 వేల జాలి యాకు ఇళ్లు, అయిదు వేల పెంకుటిళ్ళు తుపానువల్ల నాశనమయ్యాయి పెంకుటిళ్ళ పరిస్థితులు కూడా. జాలి యాకులువలె ఎగిరిపోవడం కన్న, వివి ఎడుగురు వయోవృద్ధులు అన్నారు.

పట్టణంలోని 28 ప్రాథమిక పాఠశాలలు పైభాగాలు అన్నీ ఎగిరిపోయాయి. పేద ప్రజలు తలదాచుకోవడానికి వీలులేకుండా పోయింది. పలువురు పాఠశాలలో పస్తు, విలువైన గంధపు చెక్కలు, జీర్నూరు, పట్టపగలు, అడంబ, మేమువరం, పెనుమర్రు తదితరాలు, చింతవర్రు, కొదేరు, బాపర్రు, రాయపాలెం గ్రామాలలో చేపల పారిశ్రామికులకు చెందిన అనేకవుగ్గాలు విరిగి పోవడం వల్ల లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. ఏడు లక్షల రూపాయల విలువైన నూలు చెడిపోయింది.

సముద్ర తీరంవల్ల వేలమందీవి, తుమ్మలపుగుపాలెం, తూర్పుతాళ్ళు, పేడుపాలెం గ్రామాలలో సుమారు 40 వేల పశువులు మరణించినట్టు వార్తలు అందాయి.

తూర్పుతాళ్ళ గ్రామంలోనే కోటి రూపాయలు విలువచేసే ఉప్పు, 40 వేల విలువచేసే నైలాన్ వలలు సముద్ర తీరానికి కొట్టుకుపోయాయని అన్నారు.

ఎగిరిపోయిన ఇళ్ళు

తూర్పుతాళ్ళు, లింగనపోయినపర, వేమలీవీ, సంతలీవీ, తుమ్మలపుగుపాలెం గ్రామాలలో తాటాకు ఇళ్ళు ఎగిరిపోయాయి. పెంకుటిళ్ళునేలమట్టమయ్యాయి.

ఈ నెల ఏడవ తేదీ ఉదయం నుంచి గంటకు సుమారు 60 కిలోమీటర్ల వైపుదిశగంలో తాలూకా అంతటా గాలివీచింది. 102 మిల్లీమీటర్ల వర్షం పడింది.

నరసాపురంలో అయిదుగురు, పేడుపాలెంలో అయిదుగురు, వేమలీవీలో అయిదుగురు, మరి ఇతర గ్రామాలలో పది మంది దుర్మరణానికి పాలయ్యారు.

నరసాపురం

40 వేల జనాభా కలిగిన నరసాపురం పురపాలక సంఘానికి ఎదిలక్షల రూపాయల విలువైన ఆస్తికి నష్టం వాటిల్లిందని మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు తెలియచేశారు.

పట్టణంలో సుమారు 20 వేల జాలి యాకు ఇళ్లు, అయిదు వేల పెంకుటిళ్ళు తుపానువల్ల నాశనమయ్యాయి పెంకుటిళ్ళ పరిస్థితులు కూడా. జాలి యాకులువలె ఎగిరిపోవడం కన్న, వివి ఎడుగురు వయోవృద్ధులు అన్నారు.

పట్టణంలోని 28 ప్రాథమిక పాఠశాలలు పైభాగాలు అన్నీ ఎగిరిపోయాయి. పేద ప్రజలు తలదాచుకోవడానికి వీలులేకుండా పోయింది. పలువురు పాఠశాలలో పస్తు, విలువైన గంధపు చెక్కలు, జీర్నూరు, పట్టపగలు, అడంబ, మేమువరం, పెనుమర్రు తదితరాలు, చింతవర్రు, కొదేరు, బాపర్రు, రాయపాలెం గ్రామాలలో చేపల పారిశ్రామికులకు చెందిన అనేకవుగ్గాలు విరిగి పోవడం వల్ల లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. ఏడు లక్షల రూపాయల విలువైన నూలు చెడిపోయింది.

శాసనసభ్యుడు శ్రీ శేషావతారం అభ్యర్థన

నరసాపురం, నవంబరు 11 — శాసన సభ్యులు శ్రీ పోలిశెట్టి శేషావతారం పేదల ప్రజలకు సహాయం చేయడానికి ఈ కింది విధంగా అభ్యర్థించారు:

"ఈ ప్రాంతం ప్రజాజీవితం యావత్తు స్తంభించిపోయినది. గత నాలుగు రోజుల నుంచి కనీసం గంజి కాచుకోడానికైనా పొయ్యిలో బొగ్గులు, వంటచెరకు అన్నహక్కులైన ప్రజలు ఇబ్బంది చెందడానికి వీలుకానున్నది. కలిగి వున్నవారి ధాన్యం, గిడ్డంగులలో వున్న ధాన్యం యావత్తూ నష్టమయ్యే పరిస్థితి నది.

"కొబ్బరిచెట్లు తదితర వృక్షజాతి గాలి బాధవలన ఎదిరోయినవి. మిగిలినా, నడికి రాకుండా పోయినవి.

"గత మే నెలలో సంభవించిన గాలిబాధ బాధితులకు ప్రభుత్వంవారు అప్పులు ఇస్తామని చెప్పి, దరఖాస్తులు తీసుకున్నారు. ఏ కొద్దిమందికో మినహా మిగిలినవారికి అప్పులు ఇవ్వలేదు. ప్రజలు ఆ అప్పు గురించి ఆశతో చూస్తూ వున్నారు.

"గాలిబాధవల్ల మొత్తానికి తుడిచిపెట్టి వేసినది. ప్రభుత్వం సత్వరం ప్రజలకు ఆర్థిక సహాయం చేయడానికి నిమ్మం. వగైరా, బదులు, ఇందు, పేసుకొనడానికి కావలసిన కలప అనగా మినహా టూలులో ఎదిరోయిన చెట్లను పేదప్రజలకు ఉచితంగా ఇప్పించాలి.

"పాఠశాలలు రెండు వారాలుపాటు మూసివేసి, నిర్వాసితులైన ప్రజలకు తాత్కాలిక వసతికి ఇప్పించాలని, రైతులకు వచ్చే రెండవ పంటకు విత్తనాలు వగైరా సరిపడిన ప్రాంతాలనుంచి సరఫరా చేయించగలందులకు, పశుగ్రాసానికి ఎంపులు కూడా అందుబాటు వుంచగలందులకు, సంభవించిపోయిన ప్రజాజీవితాన్ని పునరుద్ధరించగలందులకు సకల శక్తులు గైకొనవలసినదిగా ప్రభుత్వ వారిని కోరుతున్నాను."

చేనేతవారిని ఆదుకోండి

మంగళగిరి, నవంబరు 11— గుంటూరు జిల్లా మంగళగిరి చేనేత సహకార సంఘం కార్యదర్శి శ్రీ యేలే సూర్యప్రకాశరావు ఈ కింది విధంగా విజ్ఞప్తిచేశారు:

"తుపానువలన ఎర్రుడిన ప్రాంతానికి గుంటూరు, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలోని చేనేత పారిశ్రామికులు అనేకులు నష్టపడిపోయారు. నూలు, దీరెలు వర్షానికి తడిసి, పెనుగాలికి నూలు తెగినది.

ఇండమీద చెట్లు విరిగిపడి ఇండ్లు కూలాయి. అతివృష్టివలన ఏర్పడిన చేనేత పారిశ్రామికులు ఇబ్బందిని గుర్తెరిగి, చేనేత వారికి తగిన సహాయం ప్రభుత్వం వారు చేయగలరని కోరుతున్నాము. దీరెలు, నూలు సగ్గాలమీద వున్న అప్పులతో సహా నష్టపడిపోయాయి. పనులు చేయడానికి గాలికి తెమరలుకుంటూంటే నేత అమ్మడం అగుటకు రెండు లేక మూడు రోజులు పట్టును. కాబట్టి ప్రభుత్వం వారు పరిశీలించి తగు సత్వర సహాయం చేయగలరని కోరుతున్నాము".

ఆంధ్ర, ఒరిస్సా కోస్తాలో రైళ్ళకు అంతరాయం: వివరాలు

మద్రాస్, నవంబర్ 11— ఆంధ్ర, ఒరిస్సా కోస్తా ప్రాంతంలో మొన్న సంభవించిన పెనుతుపాను వలికంగా మద్రాస్-హౌరా, మద్రాస్-ఢిల్లీ రూటుకు అంతరాయం కలిగింది.

ఈ రూట్లపై పెక్కు రైళ్ళు అలస్యంగా లేదా మళ్ళింపు మార్గంద్వారా నడవడం జరుగుతున్నవి. కొన్నిటిని రద్దు చేశారని దక్షిణ రైల్వే నిన్న జారీచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

అంతరాయం కలిగిన రైళ్ళ వివరాలు:

నవంబర్ ఏడు, ఎనిమిదవ తేదీ హౌరా, మద్రాస్ మెయిలును విజయనగరం—కాజీపేట—నాగపూర్ మార్గంద్వారా మళ్ళించారు.

నవంబరు ఏడు, ఎనిమిదవ తేదీ హౌరా, మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌ను వాల్తేరు వద్ద నిలిపివేశారు.

ఎడవ తేదీ హౌరా, మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌ను వాల్తేరు వద్ద నిలిపివేయడం జరిగింది.

ఎడవతేదీ ఢిల్లీ, మద్రాస్ జనతా మామూలు రూటుపై నడుస్తున్నది.

నవంబర్, ఎనిమిది, తొమ్మిదవ తేదీ మద్రాస్, హౌరా ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశారు.

ఎనిమిదవతేదీ మద్రాస్, హౌరా మెయిలును కాజీపేటద్వారా మళ్ళించారు. ఇది తేదీకి చెందిన మద్రాస్, ఢిల్లీ, జనతా, మద్రాస్ ఢిల్లీ జి.టి., ఎక్స్‌ప్రెస్‌మామూలు రూటుపై అంతస్థంగా నడుస్తున్నవి.

ఎనిమిదవతేదీ మద్రాస్, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను మద్రాస్‌వద్దనే రద్దుచేశారు.

మద్రాస్ కాకినాడ సర్కార్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిదవతేదీ రైలును విజయవాడ వరకే నడుపుతారు.

పిటి మద్రాసు - హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేసినట్లు దక్షిణ రైల్వే నిన్న రాత్రి ప్రకటించింది.

దక్షిణ మధ్యరైల్వే విజయవాడ డివిజన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. శ్రీనివాసన్ నిన్న పత్రికలవారితో మాట్లాడుతూ, రైలు మార్గంపై పడిన చెట్లు, టెలిగ్రాఫ్, టెలిఫోన్ స్తంభాలను గ్యాంగ్‌మెన్ తొలగించారని, మార్గమధ్యంలో పుండిపోయిన రైళ్ళను నిన్న విజయవాడకు కొనితేవడం జరిగిందని తెలిపారు.

రాజమండ్రివద్ద సంభవించిన నష్టాలను ప్రస్తావిస్తూ గుర్రప్‌షెడ్ పైకప్పు, మరి పెక్కు క్యాబిన్ పైకప్పులు గాలికి కొట్టుకుపోయాయి. పిబ్బంది కాలనీలు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయని శ్రీ శ్రీనివాసన్ వివరించారు.

కొన్ని రైళ్ళరాకపోకలు

హైదరాబాద్ నవంబర్ 11— తుపాను మూలంగా రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగిన విజయవాడ—వాల్తేరు సెక్షన్‌లో రైలుమార్గం సురక్షితంగా వున్నట్లు తమగోనినందున ఈ సెక్షన్‌లో రైళ్ళను పునరుద్ధరించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

అయితే టెలికమ్యూనికేషన్లకు అంతరాయం కలిగిన విజయవాడ—వాల్తేరు సెక్షన్‌లో రైలుమార్గం సురక్షితంగా వున్నట్లు తమగోనినందున ఈ సెక్షన్‌లో రైళ్ళను పునరుద్ధరించినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

అయితే టెలికమ్యూనికేషన్లకు అంత



బుడమేరు బ్రిడ్జివద్ద నీరు

కోనసీమలో 50 వేల కొబ్బరితోటలు పాడు

పదిమంది మృతి, 3 లక్షలమందికి నిరాశ్రయం

వేలాది ఎకరాలలోని అరటి, చెరకు, వరి నాశనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, నవంబరు 11— ఈ నెల ఏడవ తేదీన సంభవించిన తుపాను బీభత్సంలో, ఇప్పటివరకు అందిన సమాచారాన్నిబట్టి కోనసీమలోని వివిధ గ్రామాలలో సుమారు పదిమంది మరణించారు. కొన్ని వందల సంఖ్యలో పశువులు మరణించినట్టు తెలుస్తున్నది.

కోనసీమలోని మూడు తాలూకాలలోను రమారమి 50 వేల ఎకరాలలోని కొబ్బరి తోటలు, 30 వేల ఎకరాలలోని అరటి తోటలు, అయిదు వేల ఎకరాల చెరకు తోటలు నేల కూలాయి. 50 వేల ఎకరాలలోని వరిపైరు ధ్వంసమయిపోయింది

కోనసీమలోని సుమారు ఎనిమిది లక్షల ప్రజలలో కనీసం మూడు లక్షల మందికి పైగా ఇళ్ళుకూలి నిరాశ్రయులయారు.

గాలికి గడ్డివాములు ఎగిరిపోయినందున పశుగ్రాసంకొరత ఏర్పడే ప్రమాదంవున్నది.

ఈ తుపాను ఉదయం 11 గంటల నుంచి రెండు గంటలవరకు ఉత్తర గాలులతో, మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి ఎనిమిది గంటలవరకు దక్షిణ గాలులతోను భీకరత్వాన్ని కలుగచేసినది.

తుపాను సమయంలో పడిదుక్కులవర్షం కురిసినట్టు సమాచారం అయింది.

ఏర్పాటులు— కొంచా, గోరుపోయి ప్రజలకు ఇప్పటివరకు ప్రభుత్వం సహాయం లభించలేదు. ప్రతిగ్రామంలోను ఉదయులు అన్నదానాలు చేస్తున్నారు.

అమలాపురం ఆర్. డి. వో. శ్రీ మదన మోహనరెడ్డి ఆధ్వర్యంలో సంపన్నులైన వారినుంచి, వివిధ వర్గాల సంఘాల నుంచి విరాళాలు వసూలుచేసి, నిరాశ్రయులైన వారికి తాత్కాలిక ఏర్పాటును చేస్తున్నారు

కూలిన ఇండు నష్టపోయిన వారి లెక్కలను రెవిన్యూ అధికారులు తయారు చేస్తున్నారు.

ఏటా సుమారు మూడుకోట్ల ఆదాయాన్ని సమకూర్చే కొబ్బరి, అరటి, చెరకు తోటలను రైతులు కోల్పోయారు. రమారమి పదికోట్ల మేరకు విలువైన ఆస్తులకు తీవ్ర నష్టం కలిగినది.

చేనేత పరిశ్రమకు విలువైన ఇండార్ కంబట్ వంటల సంఖ్యలో ఇళ్ళుకూలాయి. వారి చేనేత పడుగులు ధ్వంసమయాయి.

రాజోలు, అమలాపురం తాలూకాలలో ఎక్కువ భాగం కొబ్బరి తోటలు వాటికి రోడు వందల సంఖ్యలో ఇతర వృక్షాలు నేలకు ఒరిగాయి.

కృష్ణాజిల్లా గూడవల్లిపద్ద నీట మునిగిన పొలాలు

విశాఖపట్టణంలో ఐదుగురి దుర్మరణం

తుపాను బీభత్సంలో బీచ్‌రోడ్డు కోత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబర్ 11—గత గురువారంరాత్రి మంచి శనివారం వరకు సంభవించిన పెనుతుపాను కారణంగా ఎదురైన పోరాడలేనంత ప్రమాదం తీరానికి వెళ్ళిన ఆంధ్రయూనివర్సిటీ ఎం, ఎస్‌సి, చివరి సంవత్సరానికి చెందిన నలుగురు విద్యార్థులలో ఇద్దరు తుపానులో చిక్కుకొని దుర్మరణం చెందారు. మిగతా ఇద్దరిని అనుమతిలో చేర్చారు. విశ్వవిద్యాలయం విన్న వెంటనే ప్రకటించింది.

ఈ సందర్భంగా విద్యుత్తుకి పరఫరా పూర్తిగా నిలిచిపోయింది. టెలిఫోన్, టెలిగ్రాఫ్ కార్యాలు సంభవించిపోయాయి రేపూరికి ఓడల రాకపోకలను రద్దుచేశారు

తాలూకా ఆఫీసువద్ద జీపుకొట్టు, మెటీరియోలజీ సమీపాన కాంపౌండ్‌గోడ కొట్టుకొనిపోయాయి.

తుపాను బీభత్సాన్ని తలకించే నిమిత్తం రాత్రి మత్స్య పరిశ్రమల, రేవుల శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పల నాయుడు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, గ్రామ పరిశ్రమల బోర్డు చైర్మన్ శ్రీ భట్టం శ్రీరామమూర్తి, జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. ఎల్. శివరాం, మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ జి. వి. రమణ, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. బలరాం ప్రభృతులు పట్టణంలో పర్యటించారు.

తుపాను తాకిడికి తీవ్రంగా లోనైన పెంపేట, తదితర పల్లపు ప్రాంతాలు వి ప్రజలను సమీపానగల మున్సిపల్ హైస్కూలుకు తరలించి ఉచిత ఆహార నిదుపాయాలను సమకూర్చారు.

చెట్లు కూకట్లేళ్ళతో సహా కూలిపోతూ ఇరిగేషన్, టెలిఫోన్ సిబ్బందికి రైలుమార్గంపై పడినాయి కొన్ని స్టేషన్లకు కూడా నష్టం వాటిల్లింది.

వాల్తేరు వాతావరణ పంస్థ తుపాను విషయమై ముందు హెచ్చరిక చేసిన పరిణంగా రైల్వేలకు, రైళ్ళకు తీవ్రనష్టం తొంగిపోయింది. మధ్య స్టేషన్ల లో వే రైళ్ళను ఆపివేసేందుకు ఈ పారి అత్యంత ప్రమత్తతతో చర్యలు గైకొనడం జరిగింది.

గత తుపానువల్ల రైళ్ళు పీళ్ళతో మునిగిపోయినందున, రైలు మార్గాలు పరదించుకొట్టుకుపోయినందున దక్షిణమధ్య రైల్వేకు అపార నష్టం వాటిల్లింది.

వాల్తేరు వాతావరణ పంస్థ తుపాను విషయమై ముందు హెచ్చరిక చేసిన పరిణంగా రైల్వేలకు, రైళ్ళకు తీవ్రనష్టం తొంగిపోయింది. మధ్య స్టేషన్ల లో వే రైళ్ళను ఆపివేసేందుకు ఈ పారి అత్యంత ప్రమత్తతతో చర్యలు గైకొనడం జరిగింది.

గత తుపానువల్ల రైళ్ళు పీళ్ళతో మునిగిపోయినందున, రైలు మార్గాలు పరదించుకొట్టుకుపోయినందున దక్షిణమధ్య రైల్వేకు అపార నష్టం వాటిల్లింది.

కార్యదర్శి శ్రీ ఎమ్. టి. రాజశేఖరాచారి, కార్యదర్శి, విద్యుత్ మండలి చెయిర్మన్, రెవిన్యూ అధికారులు, చీఫ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

ఈ సమావేశం ప్రారంభమయ్యే సమయానికి తుపాను గురించిన పూర్తి వివరాలు అందగలవన్న ఆశాభావాన్ని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు వ్యక్తపరిచారు.

సదస్సు లేక రావలసిన ముత్యాలు హౌరా జనతా ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను రద్దుచేసినట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటనలో తెలియచేశారు.

గవర్నర్ సంతాపం

ఇటీవల తుపాను మూలంగా ఆంధ్ర కోస్తాజిల్లాలకు విపరీత నష్టం సంభవించినందుకు రాష్ట్ర గవర్నర్ కందూరాయ్ దేశాయ్ తమ సంతాపం వ్యక్తపరచారు.

ఆయన జిల్లా కలెక్టర్లకు ఒక సందేశం పంపుతూ తుపాను బాధిత కుటుంబాలకు తమ సానుభూతి ప్రకటించారు.

ఏలూరులో రెండువేల ఇండ్లకు తుపాను దెబ్బ: ఇరువురు వ్యక్తుల మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, నవంబరు 11— మొన్న విడుగాలంతో, దినుకులతో ప్రారంభమై మహోగ్రరూపమైన తుపానుతోకూడిన వర్షం వలన ఏలూరుపట్టణంలో పౌరజీవితంపూర్తిగా సంభవించిపోయింది విద్యుత్ సరఫరా, టెలిఫోను, టెలిగ్రాఫ్ సౌకర్యాలు. టెలికమ్యూనికేషన్స్ తప్పుమైపోవడంతోపాటు దన్ని నిర్వీర్యమైపోయాయి. రాత్రిఅంతా గాఢాంధకారంలో గడుపవలసి వచ్చింది. ఈ గాలివాన సాయంత్రం వాయగు గంటల నుంచి ఉధృతమైనందున పట్టణంలోని పలు వాంతాలలోని కొన్ని వేల పాకలు నేలమట్టమైనవి. రోడ్ వెంట పెక్కు చెట్లు వేళ్ళతో కూలిపోయాయి.

విద్యుత్తుకి సరఫరా తీగలు అక్కడక్కడ తెగి కిందపడిపోయాయి. ఏవిమా థియేటర్లు, తదితర పబ్లిసిటీబోర్డులు, ఇండ్లపై రేకులు గాలికిగిరి తున్న స్థితిలో పడినాయి. పట్టణంలోని రోడ్లన్నీ పూర్తిగా దెబ్బతినిపోయాయి. గాలికితోడు పెద్దవర్షం పడడంవలన పల్లపుప్రాంతాలు జలమయమైపోయాయి. విద్యుత్తుకి సరఫరా కొన్ని ప్రాంతాలలో ప్రధానంగా దెబ్బతిన్నది.

అనుమర్తులు, రైల్వేసేవక్లు, ఐస్ ఫ్యాక్టరీ మొదలైన అత్యవసర సంస్థలకు కూడావిద్యుత్తుకి సరఫరాలేనందున ఎంతో ఇబ్బంది కలిగినది. టెలికమ్యూనికేషన్ విచ్ఛిత్తితో ఏలూరు పట్టణానికి బాహ్య ప్రపంచంతో సంబంధం తెగిపోయినది.

"పట్టణంలోని టెలిఫోను దాదాపు అన్ని చెడిపోయినట్టు తెలుస్తున్నది. సినిమాలన్నీ ఆగిపోయాయి. మొన్నటి నుంచి పట్టణంలో మంచినీటి సరఫరా కూడా ఆగిపోయినది. కాలేజీకి, స్కూళ్ళకు వెళ్ళిన విద్యార్థులు తడిసి ముద్దయి అతికష్టంమీద ఇళ్ళకు చేరగలిగారు. పట్టణంలో సుమారు రెండు వేలకు పైగా ఇళ్ళు కూలిపోయినట్టు, తుపానులో చిక్కుకొన్న ఇరువురు వ్యక్తులు మరణించినట్టు తెలుస్తున్నది.

కొరకలకు విద్దంగావున్న వేలాది ఎకరాలలో వరిపంట విపరీతంగా నష్టానికి లోనయినదని, చెరకు, కొబ్బరి, అరటి, జామ, మామిడి తోటలు, తదితర తోట పంటలన్నీ నేల మట్టమైనాయని రైతాంగం గాభరపడుతున్నది.

పెటిన పెట్టుబడులు కూడా దక్కుతాయో లేదో తెలియని ఆందోళనలో రైతాంగం తల్లడిల్లిపోతున్నది.

ఏలూరుకు 10 మైళ్ళ దూరంలో గంగరాజులేరు వంతెనవద్ద మర్రిచెట్టు క్రింద తలదాచుకున్న సుమారు వంద మేకలు తుపానువలన మర్రిచెట్టు కూకట్లేళ్ళతో పడిపోవడం వలన మొత్తం అక్కడక్కడే ప్రాణాలు విడచిన దృశ్యం హృదయవిదారకంగా వున్నది.

కౌసనసభ్యుని విజ్ఞప్తి

ఏలూరు, నవంబరు 11 — శాసన సభ్యులు శ్రీ మాలి వెంకటనారాయణ పత్రికా ప్రకటనచేస్తూ ఈ కింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"తాలూకా మొత్తంపై వేలాది ఎకరాల వరి, అరటి, నిమ్మ మొదలయిన పంటలు పూర్తిగా నష్టమై పోయినవి. కోసిన పనల మీద వున్నపంట పూర్తిగా నష్టంకాగా, కొయడానికి సిద్ధంగావున్నది ధ్వంసమైపోయింది. చేపల, మధ్య తరగతి రైతాంగం స్థితి చూడగా దాని దయనీయమై వున్నది. ఇట్టి స్థితిలో ప్రభుత్వం దెబ్బతిన్న వారికు తక్షణ రిలీఫ్ ఇవ్వాలి నష్టమైన ఇండుకు ఆర్థిక సహాయం చేయాలి.

"పట్టణంలో పూర్తిగా పాడైన రోడ్లను బాగుచేయడానికి తగిన సహాయం చేయాలి. చేనేత పద్మశాలకు, వృత్తివని వారికి సహాయపడాలి. రైతులకు రెండవ పంటకు విత్తనాలు, ఎరువులు, తక్కువ వడ్డీకి అప్పు విచ్చేయడానికి తగిన ఏర్పాటు చేయవలసిందిగా అర్థిస్తున్నాను"

తాడేపల్లిగూడెంలో గోడకూలి ఒకస్త్రీ మృతి

తుపాను తాకిడికి పెక్కు గిడ్డంగులు, రైస్‌మిల్లు నేలకూలిన వైనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, నవంబర్ 11 — ఇటీవల సంభవించిన పెనుతుపాను సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లాలో పేద, మధ్య తరగతి ప్రజాసౌకర్యానికి తీరని నష్టం వాటిల్లింది.

వస్త్రపాతం వాయగు అంగుళాలకు కొంచెం హెచ్చుగా మాత్రమే రికార్డు అయినప్పటికి గాలి వేగం గంటకు వంద మైళ్ళకుపైగా వున్నది.

రైల్వే, రోడ్డు రవాణా సౌకర్యాలకు అంతరాయం కలిగినా వేలాది చెట్లు కూకటి వేళ్ళతోసహా నేల కూలాయి.

తదనంతరం తిరిగిన పెక్కు విద్యుత్ స్తంభాలు, టెలిఫోన్ స్తంభాల మరమ్మతులకు ఒక వారం రోజులు పట్టవచ్చు. పట్టణంలో ఒక గోడ కూలినదగా 64 సంవత్సరాల మహిళ మరణించింది. మరి పలువురికి గాయాలు తగిలాయి. వంద లాది గృహాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

పలువురు ప్రజలు రైల్వేస్టేషన్‌లోను ప్రభుత్వ భవనాలలోను తలదాచుకున్నారు.

గోదాము, రైస్ మిల్లులలోని వరి నిల్వలు బాలు నిటిమంపుగు గురైనాయి పెక్కు గోదాములతోపాటు ధార్మిక మోడరన్ రైస్‌మిల్లు పూర్తిగా కూలిపోయింది.

తాడేపల్లిగూడెం ఎడ్డాపాకి పంచదార నిల్వ నష్టమై రూపాయలతో పుంతవచ్చునని అంచనా వేస్తున్నారు. కోతకు వచ్చిన అపరిపక్వంగా కొంత మేరకు దెబ్బతిన్నవి

ఎండతేలడం, అరటి చెరకు పంటలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. తోగు, పూరిగా వున్నవి.

యంత్రాలు పంపూర్తిగా నాశనమైనాయి.

పెనుతుపాను సంభవించిన శుక్రవారం నాడు అన్ని హోటల్స్, దుకాణాలను మూసివేశారు. కొన్నిటిని మాత్రమే మరుసటి రోజు తెరిచారు.

నష్టాల గురించి అందవలసిన నిమిత్తం రెవిన్యూ, పోలీసు అధికారులు వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నారు.

విద్యుద్ఘాతానికి అధ్యాపకుని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, నవంబరు 11— ఎనిమిదవ తేదీన రేపల్లె జూనియర్ కాలేజీలో పైన్సు అధ్యాపకునిగా పనిచేస్తున్న పసుపూడి యజ్ఞనారాయణ (35) తమ స్వగృహం పేరూరిలో విద్యుదుత్పత్తికి ప్రమాదానికిలోనై మరణించాడు. ఆయనకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు, అత్తింగారు వున్నారు.

రేపల్లె తాలూకా తిరిగి మరొక తుపాను దీభత్సానికి లోనైంది. లంకలు అరటి తోటలు, మిర్చి, వరిపైరు నష్టానికి గురయ్యాయి.

గణపవరం పరపతి సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పత్తిపర్లి, నవంబరు 11— గుంటూరు జిల్లా పత్తిపర్లి తాలూకా గణపవరం పేదల సహకార పరపతి సంఘం ఎన్నికలను సరసరావుపేట సర్కిల్ సహకార సంఘం (క్రెడిట్ సర్కిల్) రిజిస్ట్రార్ శ్రీ పి. మోహన్‌దాసు ఎన్నికల అధికారిగా ఇటీవల జరిపించారు. మహాజనసభలో ఈ కింది వారిని కొత్త పాలకవర్గంగా ఎన్నుకున్నారు:

శ్రీ రహూరి వెంకటేశ్వర్లు (ప్రెసిడెంటు, శ్రీ పల్లపాటి పుల్లయ్య సెక్రటరీ, సర్వశ్రీ రాయపాటి హనుమంతరావు, సర్దార్ రామయ్య, జూపల్లి వెంకయ్య కె. పెద్దన్న.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహాసభలు

విజయవాడ, నవంబరు 11— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మెడికల్ ప్రాక్టీషనర్లు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కవిరాజ మోహన్ ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఈ నెల 18, 19వ తేదీలలో ఇక్కడ ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహాసభలు జరుగుతాయి. తొలిరోజు సభకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ ఇబ్రహీం అలీఅన్సారీ అధ్యక్షత వహిస్తారు. కోవరెటివ్ హెడ్‌క్వార్టర్ శాఖ మంత్రి శ్రీ ఆనగాని భగవంతరావు సభను ప్రారంభిస్తారు.

"మద్రాసు స్కూల్ ఆఫ్ ఇండియన్ శాఖ మంత్రి శ్రీ జి. వి. వెంకన్న వైద్యశాస్త్ర పరిశోధనలు ప్రారంభిస్తారు. ఈ సభకు ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు డాక్టర్ వై. సూర్యనారాయణరావు అధ్యక్షత వహిస్తారు. రాత్రి వ్యాపారంగా విద్యుద్దీప్తులు, వందితులు హాజరై వైద్యశాస్త్ర పరిశోధనలో ఉపన్యసిస్తారు."

అమలాపుర

కాంగ్రెసు వాదులకు ప్రధాని లేఖ

(1వ పేజీ తరువాయి)

ఈ రోజున మనం చూస్తున్నది వ్యక్తుల మధ్య కేవలం పోటీ కాదు. అధికారంకొరకు పోరాటం అంతకన్నా కాదు. ఇదేదో పార్టీ మెటు పార్టీకి, విభిన్న విధానాల విధానాలకు మధ్య జరుగుతున్న పోరాటం తెలిసైనదీ కాదు.

ఇది, కాంగ్రెసు లక్ష్యంపట్ల, ఏ పద్ధతుల్లో కాంగ్రెసు పనిచేయాలో దానిపట్ల భిన్నాభిప్రాయాల మధ్య వ్యత్యాసాల మధ్య సంఘర్షణ.

"ఇది, ఒకవైపున సంస్థలో సోషలిజం కోసం, మార్పుకోసం, పరిపూర్ణ అంతరంగిక ప్రజాస్వామ్యం కోసం, పర్యవసానం కోసం నిలబడ్డవారికీ, మార్పునకు ఏ విధమైన తత్వం, దాయకమో, కాంగ్రెసులో ఎంపికపూర్వకంగా యిష్టపడేవారికీ మధ్య జరుగుతున్న ఘర్షణ.

కొంతమంది రెండోవర్గంలో వున్నారు. ఈ మౌలిక వివరణ ఏమీ చెప్కుచెరదు. ఒక గ్రూపుపై దృష్టితో ఎక్కువమంది ఒకరో అలా వ్యక్తి వున్నంత మాత్రాన అతను పరిస్థితికి సంబంధించిన మౌలిక వాస్తవాల్ని కాదనడం చేయలేదు.

కాంగ్రెస్ సంస్థ ప్రజాస్వామ్యానికి, సెక్యులరిజానికి, సోషలిజానికి, అంతర్జాతీయ సంబంధాలలో శాంతి నివారణానికి తట్టుబడి వుంటుంది.

మన సంస్థను చెందిన వివిధ విధాన నిర్ణయ శాఖలు అవి వర్కింగ్ కమిటీగా నివ్వండి, ఎ. ఐ. సి. సి. గానివ్వండి, లేదా ప్రత్యేకంగా సమావేశంగా నివ్వండి. ఈ లక్ష్యంపట్ల ఇవ్వాళ్ళ వున్నదే దాటిస్తూ వచ్చాయి. కాని కాంగ్రెస్ కి పలు ఒక వర్గం బయటపడింది. దానికి ఈ లక్ష్యాలతో పూర్తి సంబంధం లేదు. ఈ వర్గానికి చెందినవారు ఈ ఆదర్శాలకు దాటి మార్గమేదో చేస్తున్నారు. ఎంచేతనంటే, కాముగునుక బహిరంగంగా తమ అభిప్రాయ భేదాల్ని ప్రకటిస్తే పార్టీ నుంచి పొందిన తమ అధికారం, ఎదుకుండి దిగిపోతుందని వారికి తెలుసు.

కాంగ్రెస్ లో వున్న ఈ వర్గం కొత్తగా తలెత్తినదేమీ కాదు. గత 22 సంవత్సరాలుగా, అంతకన్నా ముందు నుంచే మన పార్టీలో వుంటూ వచ్చింది. ఈ వర్గం, బృహత్ ఆర్థిక, సాంఘిక మార్పుల్ని తీసుకు రావడానికి నిరాకరించి చేసిన ప్రయత్నాల్ని నిరంతరం అడ్డుకొని వమ్ము చేయడం ద్వారా ప్రత్యేకత్వాన్ని సంతరించింది. సాంఘిక మార్పును గొప్పవిగా చూసినంగా కాంగ్రెస్ ను మహాత్మా గాంధి, నెహ్రూ మలిచారు.

తేలికలో మనుషులు కొనలేని ప్రతి రైల్వే టికెట్, కోసం వర్గ ఎమోదాలను నిరాకరించడానికి ఒక బొరిమను నిలు మిందాల్ని సిదరన్ రైల్వే ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం అమోదించినట్లు కార్పిన్ వార్త.

కోస్తా జిల్లాలలో వరి పైరుకు దెబ్బ

(1 వ పేజీ తరువాయి)

శ్రీ సంజీవయ్య కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తుపానుబాధితులకు తమ సంతాపం వ్యక్తపరుస్తూ మేనెలాఖరవరకుంటి ఇంకా కొనాలేకుండా వున్న ఆ ప్రాంతం ప్రజలకు ఈ ఉత్పాత పరిస్థితి నుంచి ఇబ్బంది తగలకుండా చూడవలసిందిగా అయనవన్నారు.

శ్రీ జి. సత్యనారాయణ

కాసు సత్యనారాయణ శ్రీ జి. సత్యనారాయణ నేడు ఒక ప్రకటనచేస్తూ పశ్చిమ గోదావరి జిల్లాలో అనుకున్నకాలానికి పనిగోల్లకు పైగా నష్టం జరిగి వుండుందని తెలియచేశారు.

ఆయన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ఒక మెమోరాండం సమర్పించారు. బకాయిల వసూలు నిలుపుదల చేయాలని, తుపాను బాధితులకు కొత్త రిమిషన్ మంజూరు చేయాలని ఆయన ఆయన మెమొరాండంలో కోరారు.

రెండు రైళ్ళ రద్దు

మద్రాసు, నవంబర్ 11— నేడిక్కడ నుంచి బయలుదేరవలసిన మద్రాసు—హౌరా జనతా ఎక్స్ ప్రెస్, మద్రాసు—హౌరా ఎక్స్ ప్రెస్‌లను నేడు రద్దుచేశారు.

ఆంధ్రప్రదేశ్ తుపాను మూలంగా కొన్నిచోట్ల రైల్వే మార్గానికి గండ్లుపడడం వల్ల ఈ రైళ్ళరద్దు జరిగినట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటనవల్ల తెలుస్తున్నది.

నర్సాపురం తాలూకాలో ఆరులక్షల ఎకరాలు జలమయం

పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన నర్సాపురం తాలూకాలో అనేక ఎకరాలలో నంట నీరు ముంచెత్తుతుంది అని నరసాపురం కాహేలీదారు వల్ల తెలుస్తున్నది.

తుపానుబాధిత ప్రాంతాలలో రెవిన్యూ శాఖ, వ్యవసాయ శాఖ ఎందరాయితరాష్ట్ర శాఖల మంత్రులు పర్యటించనున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో మృతులసంఖ్య పెరుగుదల

తుపాను మూలంగా పశ్చిమ గోదావరి జిల్లాలో మరణించినవారి సంఖ్య 418 కి పెరిగినట్టు నేటి ఉదయం పోలీసు అధికారులు తెలిపారు.

ప్రధానిపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ క్రమశిక్షణ చర్య గైకొనగలదా?

సమావేశాన్ని వాయిదా వేయవలసిందన్న సుఖాడియా సూచనను శ్రీ నిజలింగప్ప త్రోసిపుచ్చడంపట్ల పరిశీలకుల భావన

సంస్థలో సంక్షోభం దృష్ట్యా ఉభయశిబిరాలలో ఉన్నత స్థాయి సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 10—

పార్టీలో సమైక్య సాధనకు కాంగ్రెసు ముఖ్యమంత్రులు మరొక ప్రయత్నం చేయనున్న దృష్ట్యా వర్కింగ్ కమిటీని వాయిదా వేయవలసిందిగా రాజస్థాన్ ముఖ్యమంత్రి కోరినప్పటికి వర్కింగ్ కమిటి సమావేశాన్ని రేపు సాయంత్రం నాల్గు గంటలకు జరపడానికి శ్రీ నిజలింగప్ప, ఆయన అనుయాయులు నేటిరాత్రి నిర్ణయించారు

కాంగ్రెస్‌లో సామరస్యసాధనకై మరొక ప్రయత్నం చేసేందుకు రేపు యిక్కడ సమావేశమవుతున్న ముఖ్యమంత్రులు ఆఖరి క్షణంలో జోక్యం చేసుకొని చీలికను నివారించకపోతే, శ్రీ నిజలింగప్ప నాయకత్వాన యిక్కడ రేపు జరుగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిపై క్రమశిక్షణా చర్యను తీసుకోవచ్చునని భావిస్తున్నారు.

ఈ సంవత్సరాంతానికి పార్టీ నూతన దృష్ట్యా వర్కింగ్‌కమిటీ సమావేశం ధృవపరిచి ఎన్నిక చేసేందుకై ఎ.ఐ.సి.సి. కాబోయే వెయవలసిందిగా కాసు చేసిన సమావేశం జరపాలని ప్రధాని వర్గంవారు సూచనను వరిశీలించగలరని శ్రీ నిజలింగప్ప హోమ్ మినిస్టర్ నోటీసును వర్కింగ్ కమిటీ తిరస్కరించిన తరువాతకూడా నవంబర్ 22, 23 తేదీల ధిల్లీలో ఎ.ఐ.సి.సి. సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకుగాను శ్రీమతి ఇందిరా గాంధిపై ఈ చర్య తీసుకొన్నారు.

వర్కింగ్ కమిటీ శ్రీమతి గాంధి మరియు సిండికేట్ సభ్యత్వం నుంచి తొలగించవచ్చునని, సంస్థ నుంచి అమెను బహిష్కరించకపోవచ్చునని ఈ రాత్రి వార్తలు తెలుస్తున్నాయి

ఈ ప్రయత్నానికి శ్రీ నిజలింగప్ప, మురార్జి, కామరాజ్‌లతో సమావేశమవడం అనంతరం తుది రూపమిచ్చినట్లు తెలుస్తున్నది. కామరాజ్ ఈ రోజు మద్రాసునుంచి ఇక్కడికి వచ్చారు.

తన సహచరులతో ప్రధాని చర్చలు

ప్రధాని నేటి సాయంత్రం శ్రీయుతులు జగ్‌జీవన్‌రామ్, వసంతదాదా పాటిల్, అహమ్మద్, సర్దార్ సింగ్, ఉమాశంకర్ దీక్షిత్, బ్రహ్మానందరెడ్డి, దినేష్‌సింగ్ ప్రభృతులతో చర్చలు జరిపారు.

మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ఒకటి, రెండు రోజులలో ఇక్కడకు రానున్నారని అనుకుంటున్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్‌తో సంజీవరెడ్డి చర్చలు

లోకసభ మాజీ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి శ్రీ జగన్, శ్రీ జగ్‌జీవన్‌రామ్‌లతో సహా కొంతమంది నాయకులతో చర్చలు జరిపారు.

ఇందిరాగాంధి, నిజలింగప్పల మధ్య జరిగిన చర్చలను పరిశీలించడానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ రేపు సాయంత్రం 4.00 గంటలకు సమావేశం కానుండగా, ఏడుగురు కాంగ్రెసు ముఖ్యమంత్రులు రేపు రాత్రి ఏడు గంటలకు సమావేశం కానున్నారు.

అస్వస్థతగా వున్నందువల్ల హరియానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ ఈ సమావేశానికి హాజరు కావడంలేదు

రాజస్థాన్ ముఖ్యమంత్రి ప్రకటన

కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశం

శ్రీ పాటిల్ ఇక్కడి నుంచి బయలుదేరేముందు విలేకరులతో మాట్లాడుతూ, తన ఆశలన్ని నేటి సాయంత్రం జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశం పైనే ఆధారపడి వున్నాయన్నారు.

ముఖ్యమంత్రుల ప్రయత్నం విఫలమైతే తాంతా తప్పుపై పోతాయని, అటి జరుగరాదని మరొక సారి ముఖ్యమంత్రులందరు తమ ఆశలు పెట్టుకున్నానని శ్రీ పాటిల్ చెప్పారు.

ఆఖరి సమయంలో పరిష్కారం సాధ్యమవి లేనిపక్షంలో అని ప్రశ్నించగా, కాంగ్రెసులో పరిస్థితి భవిష్యత్తులో సమావేశమై నేటి సాయంత్రం జరుగబోయే వర్కింగ్ కమిటీ సమావేశంపట్ల తమ వ్యూహాన్ని గురించి సమాలోచనలు జరిపారు

ఈ చర్చలలో పాల్గొన్నవారిలో శ్రీ కె. కామరాజ్, శ్రీ మురార్జి దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీ కె. సి. పంత్, శ్రీ ఎస్. నంజప్ప రెడ్డి వున్నారు

శ్రీ రెడ్డి మినహా తక్కినవారందరు వర్కింగ్ కమిటి సభ్యులు.

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ, శ్రీ అత్యుల్ఘోష్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ కూడా అర్థాంతరంగా ఈ సమావేశానికి హాజరైనారు. చర్చలు జరుగుతుండగా శ్రీ మురార్జి దేశాయ్, డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, శ్రీ అత్యుల్ఘోష్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నివాసభవనం నుంచి వెళ్ళిపోయారు.

శ్రీ నిజలింగప్ప ఇంటిలో సమావేశం దాదాపు 90 నిమిషాలు కొనసాగింది.

శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన నేడు ఒక పరిమాణతమే వర్కింగ్ కమిటీ సమావేశాన్ని జరపాలని వారు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

అయితే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం రేపు కూడా జరిగే అవకాశం లేకపోలేదు.

శ్రీ వీరేంద్ర పాటిల్ ఢిల్లీ పయనం

బెంగుళూరు, నవంబర్ 11— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ కాంగ్రెస్ పార్టీలో సమైక్యాన్ని పాటించడానికి తాను చేస్తున్న ప్రయత్నాలను నమ్ము చేయగల విధంగా ఇవ్వవలసిందిగా ఏదీ నవరించబోదన్న ఆశతో నేటి మధ్యాహ్నం ఇక్కడి నుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లాడు.

శ్రీ పాటిల్ వెంట మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య కూడా వున్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా నేటి సాయంత్రం ఢిల్లీలోని రాజస్థాన్ హౌస్‌లో ఏర్పాటుచేసిన కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీ పాటిల్ పాల్గొంటారు.

సిండికేట్ సభ్యుల సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 11— సిండికేట్ సభ్యులలో పెక్కుమంది నేటి ఉదయం ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నివాస భవనంలో సమావేశమై నేటి సాయంత్రం జరుగనున్న వర్కింగ్ కమిటీ సమావేశంపట్ల తమ వ్యూహాన్ని గురించి సమాలోచనలు జరిపారు

ఈ చర్చలలో పాల్గొన్నవారిలో శ్రీ కె. కామరాజ్, శ్రీ మురార్జి దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీ కె. సి. పంత్, శ్రీ ఎస్. నంజప్ప రెడ్డి వున్నారు

శ్రీ రెడ్డి మినహా తక్కినవారందరు వర్కింగ్ కమిటి సభ్యులు.

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ, శ్రీ అత్యుల్ఘోష్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ కూడా అర్థాంతరంగా ఈ సమావేశానికి హాజరైనారు. చర్చలు జరుగుతుండగా శ్రీ మురార్జి దేశాయ్, డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, శ్రీ అత్యుల్ఘోష్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నివాసభవనం నుంచి వెళ్ళిపోయారు.

శ్రీ నిజలింగప్ప ఇంటిలో సమావేశం దాదాపు 90 నిమిషాలు కొనసాగింది.

శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన నేడు ఒక పరిమాణతమే వర్కింగ్ కమిటీ సమావేశాన్ని జరపాలని వారు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

అయితే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం రేపు కూడా జరిగే అవకాశం లేకపోలేదు.

శ్రీ వీరేంద్ర పాటిల్ ఢిల్లీ పయనం

బెంగుళూరు, నవంబర్ 11— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ కాంగ్రెస్ పార్టీలో సమైక్యాన్ని పాటించడానికి తాను చేస్తున్న ప్రయత్నాలను నమ్ము చేయగల విధంగా ఇవ్వవలసిందిగా ఏదీ నవరించబోదన్న ఆశతో నేటి మధ్యాహ్నం ఇక్కడి నుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లాడు.

శ్రీ పాటిల్ వెంట మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య కూడా వున్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా నేటి సాయంత్రం ఢిల్లీలోని రాజస్థాన్ హౌస్‌లో ఏర్పాటుచేసిన కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీ పాటిల్ పాల్గొంటారు.

శ్రీ పాటిల్ ఇక్కడి నుంచి బయలుదేరేముందు విలేకరులతో మాట్లాడుతూ, తన ఆశలన్ని నేటి సాయంత్రం జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశం పైనే ఆధారపడి వున్నాయన్నారు.

ముఖ్యమంత్రుల ప్రయత్నం విఫలమైతే తాంతా తప్పుపై పోతాయని, అటి జరుగరాదని మరొక సారి ముఖ్యమంత్రులందరు తమ ఆశలు పెట్టుకున్నానని శ్రీ పాటిల్ చెప్పారు.

ఆఖరి సమయంలో పరిష్కారం సాధ్యమవి లేనిపక్షంలో అని ప్రశ్నించగా, కాంగ్రెసులో పరిస్థితి భవిష్యత్తులో సమావేశమై నేటి సాయంత్రం జరుగబోయే వర్కింగ్ కమిటీ సమావేశంపట్ల తమ వ్యూహాన్ని గురించి సమాలోచనలు జరిపారు.

శ్రీ కామరాజ్‌తో శ్రీ వీరేంద్రపాటిల్ చర్చలు

వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ చర్చలు జరిపారు.

అయితే కాంగ్రెసు అధ్యక్షునితో దాదాపు నలభై నిమిషాలు వున్నారు.

ఆ తర్వాత శ్రీ పాటిల్ కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఉత్తర ప్రదేశ్ నివాస వెళ్లారు.

ప్రధాని వైఖరిపట్ల శ్రీ శ్రీరామారెడ్డి విమర్శ

బెంగుళూరు, నవంబర్ 11— ప్రధాని నిరంకుశత్వాన్ని దోషిని అవలంబిస్తున్నారని, పార్టీ నిబంధనాలను తనకు అనుకూలంగా వినియోగించుకోవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెసు ఎం. పి. శ్రీ శ్రీరామారెడ్డి నేడు ఆరోపించారు.

కాంగ్రెసు సంస్థలో చీలిక నివారణకు మరొక ప్రయత్నం

(1 వ పేజీ తరువాయి)

నే డిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో, హోం మంత్రి శ్రీ చవాన్‌తో సమాలోచనలు జరిపారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ బెంగళూరు నుంచి ధిల్లీ బయలుదేరేముందు విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రుల ప్రయత్నాలపైనే తన ఆశలన్ని ఆధారపడి వున్నాయని, తాను విఫలురైతే సంస్థలో చీలిక అనివార్యం కాగలదని హెచ్చరించారు.

ప్రధానితో రాజస్థాన్ ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, నవంబర్ 11— రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నేటి ఉదయం ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో సమావేశం జరిపారు.

కాంగ్రెసులోని రెండు వర్గాల మధ్య సమైక్యాన్ని పాటించడానికి శ్రీ సుఖాడియా మాధ్యమపై నేటి సాయంత్రం ఇక్కడ కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశం జరగనున్నది.

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి.ఎం.సాదిక్ కూడా నేటి ఉదయం ఇక్కడ ప్రధానిని కలుసుకున్నారు.

యు ఎస్.ఐ. విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నారు:

నిన్న రాత్రి ప్రొదుపోయిన సమ్మిళిత రాజధానికి వచ్చిన రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా కాంగ్రెసులో సామరస్య సాధనకు చేస్తున్న ప్రయత్నాల సందర్భంలో నేడిక్కడ సమాలోచనలు జరపారు. ప్రారంభించారు.

ఆయన హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్‌తో దాదాపు 20 నిమిషాలపేపు చర్చలు జరిపారు.

తర్వాత ఆయన కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌తో కూడా సమావేశం జరిపారు.

కాగా, రాజస్థాన్ హౌస్‌లో మకాం చేసిన శ్రీ సుఖాడియాతో సంప్రతింపులు జరపడానికి శ్రీ నిజలింగప్ప ప్రయత్నించినట్లు కూడా తెలుస్తున్నది.

తర్వాత శ్రీ సుఖాడియా ప్రధానితో ఇరవై నిమిషాలపాటు సమాలోచనలు సాగించారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ ప్రధానితో సుమారు 75 నిమిషాలపేపు చర్చించారు.

కాంగ్రెసు అధ్యక్షునితో శ్రీ సుఖాడియా సంభాషణలు

శ్రీ సుఖాడియా నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పతో ఇరిపోలులో మాట్లాడారు. ఆయన నేటి సాయంత్రం శ్రీ నిజలింగప్పను కలుసుకొనగలరని భావిస్తున్నారు.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ జైసుఖ్‌లాల్ హాథీ రాజస్థాన్ హౌస్‌లో శ్రీ సుఖాడియాను కలుసుకున్నారు. వారిరువురు దాదాపు 10 నిమిషాలపేపు చర్చలు జరిపారు.

కాంగ్రెసు ముఖ్యమంత్రులు నేటి రాత్రి 7 గంటలకు ఇక్కడి రాజస్థాన్ హౌస్‌లో సమావేశమయ్యేలా వారిలో చాలా మంది ఎక్కువ మందిని శ్రీ సుఖాడియా కలుసుకుని పరస్పర అభిప్రాయాలను తెలుపుకుంటారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం ఇక్కడ శ్రీ సుఖాడియాను కలుసుకున్నారు

సిండికేట్ సభ్యుల సమాలోచనలు

న్యూఢిల్లీ, నవంబర్ 11— సిండికేట్ సభ్యులలో పెక్కుమంది నేటి ఉదయం ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నివాస భవనంలో సమావేశమై నేటి సాయంత్రం జరుగనున్న వర్కింగ్ కమిటీ సమావేశంపట్ల తమ వ్యూహాన్ని గురించి సమాలోచనలు జరిపారు

ఈ చర్చలలో పాల్గొన్నవారిలో శ్రీ కె. కామరాజ్, శ్రీ మురార్జి దేశాయ్, శ్రీ ఎస్. కె. పాటిల్, డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్, శ్రీ కె. సి. పంత్, శ్రీ ఎస్. నంజప్ప రెడ్డి వున్నారు

శ్రీ రెడ్డి మినహా తక్కినవారందరు వర్కింగ్ కమిటి సభ్యులు.

అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ, శ్రీ అత్యుల్ఘోష్ కూడా చర్చలలో పాల్గొన్నారు.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్ కూడా అర్థాంతరంగా ఈ సమావేశానికి హాజరైనారు. చర్చలు జరుగుతుండగా శ్రీ మురార్జి దేశాయ్, డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్, శ్రీ అత్యుల్ఘోష్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నివాసభవనం నుంచి వెళ్ళిపోయారు.

శ్రీ నిజలింగప్ప ఇంటిలో సమావేశం దాదాపు 90 నిమిషాలు కొనసాగింది.

శ్రీ నిజలింగప్ప అధ్యక్షతన నేడు ఒక పరిమాణతమే వర్కింగ్ కమిటీ సమావేశాన్ని జరపాలని వారు నిర్ణయించుకున్నట్లు తెలుస్తున్నది.

అయితే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం రేపు కూడా జరిగే అవకాశం లేకపోలేదు.

శ్రీ వీరేంద్ర పాటిల్ ఢిల్లీ పయనం

బెంగుళూరు, నవంబర్ 11— మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ కాంగ్రెస్ పార్టీలో సమైక్యాన్ని పాటించడానికి తాను చేస్తున్న ప్రయత్నాలను నమ్ము చేయగల విధంగా ఇవ్వవలసిందిగా ఏదీ నవరించబోదన్న ఆశతో నేటి మధ్యాహ్నం ఇక్కడి నుంచి విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లాడు.

శ్రీ పాటిల్ వెంట మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. హనుమంతయ్య కూడా వున్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా నేటి సాయంత్రం ఢిల్లీలోని రాజస్థాన్ హౌస్‌లో ఏర్పాటుచేసిన కాంగ్రెసు ముఖ్యమంత్రుల సమావేశంలో శ్రీ పాటిల్ పాల్గొంటారు.

శ్రీ పాటిల్ ఇక్కడి నుంచి బయలుదేరేముందు విలేకరులతో మాట్లాడుతూ, తన ఆశలన్ని నేటి సాయంత్రం జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశం పైనే ఆధారపడి వున్నాయన్నారు.

ముఖ్యమంత్రుల ప్రయత్నం విఫలమైతే తాంతా తప్పుపై పోతాయని, అటి జరుగరాదని మరొక సారి ముఖ్యమంత్రులందరు తమ ఆశలు పెట్టుకున్నానని శ్రీ పాటిల్ చెప్పారు.

ఆఖరి సమయంలో పరిష్కారం సాధ్యమవి లేనిపక్షంలో అని ప్రశ్నించగా, కాంగ్రెసులో పరిస్థితి భవిష్యత్తులో సమావేశమై నేటి సాయంత్రం జరుగబోయే వర్కింగ్ కమిటీ సమావేశంపట్ల తమ వ్యూహాన్ని గురించి సమాలోచనలు జరిపారు.

"ఢిల్లీ ఎ.ఐ.సి.సి.కి హాజరుకండి"

సభ్యులకు కాంగ్రెసు సోషలిస్టు కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 11— ధిల్లీలో నవంబర్ 22 వ తేదీన జరుగనున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి సభ్యులందరూ హాజరుకావాలని ఎ.ఐ.సి.సి. సభ్యులకు అలిండియా కాంగ్రెసు సోషలిస్టు కార్యాచరణ సంఘం నేడు విజ్ఞప్తి చేసింది

ఈ సంఘం కన్వీనరు శ్రీ ఇంద్రజిత్ యాదవ్ శ్రీ హెచ్. డి. మాలవీయ, శ్రీ అమరనాథ్ విద్యాలంకార్ లు సంతకాలతో వెలువరిచిన ఈ సంయుక్త విజ్ఞప్తిలో సభ్యులందరూ హాజరు కావడం ద్వారా సంస్థలో "పెత్తందార్లు"అని స్థానంలేని వివక్షతను అణచివేయడానికి ప్రయత్నం చేయాలని కోరారు.

తమ సంయుక్త ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు.

"సంస్థలో పెత్తందార్ల ప్రమాదం నానాటికి పెరిగిపోతున్నదని సోషలిస్టు కార్యాచరణ సంఘం పెక్కుమంది కాంగ్రెసు నాయకులను హెచ్చరించింది. దొంగ పద్ధతులు, డబ్బుద్వారా కాంగ్రెసు సంస్థలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడమనేది మరొక ఉదాహరణగా మారుతుంది. అంతేగాకుండా దేశంలో యిప్పటికి ఎదుర్కొంటున్న కొనసాగిందాడికి కాంగ్రెసువాదులే ఒక పరికరంగా వాడుకోవడానికి వారు యత్నిస్తున్నారు.

"కాంగ్రెసు సంస్థ తన సోషలిస్టు విధానాలను అమలుజరపడం ద్వారా మాత్రమే మనుగడుంది. అప్పుడే ప్రజల అండదండలను అలిందగలవు

"సోషలిస్టు లక్ష్యాలను చిత్తశుద్ధితో అమలు జరిపాలని కోరే కాంగ్రెసు వాదులు కార్యక్రమాలకు సిండికేట్ నాయకులు ఎప్పుడూ అవరోధం కల్పిస్తూనే వున్నారు. బ్యాంకులను జాతీయం చేసిన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి సాహసోపేతమైన చర్య గైకొనడంవల్ల మారిన వాతావరణం ఏర్పడింది. కాంగ్రెసువల్ల ప్రజలలో విశ్వాసం బలపడింది.

"అయితే ఈ చర్యను కాంగ్రెసు "పెత్తందారు" సహించజాలరు. అప్పటి నుంచి కాంగ్రెసు పార్టీలో వస్తున్న మార్పులను భగ్నం చేయడానికి వారు అనేక కుట్రలు కృషి చేస్తున్నారు. ఎ.ఐ.సి.సి.లో మెజారిటి సభ్యులు కోరినప్పటికి ఎ. ఐ. సి. సి. సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి నిరాకరించడం వారి ప్రజాస్వామ్య విరుద్ధ పద్ధతులకు చిహ్నం.

"ఈ విషయాన్ని ఎ. ఐ. సి. సి. సభ్యులు గుర్తించాలి అని సోషలిస్టుపోరం కాంగ్రెసువాదులకు విజ్ఞప్తి చేస్తున్నది."

ఖమ్మంజిల్లా జనసంఘ మహాసభలు

భద్రాచలం, నవంబర్ 11— నవంబర్ 15, 16 17 తేదీలలో భద్రాచలంలో భారతీయ జనసంఘ ఖమ్మం జిల్లా ద్వితీయ వార్షిక మహాసభలు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ రాష్ట్ర మండలి సభ్యులు శ్రీ బంగారెడ్డి కార్యనిర్వాహక శ్రీ జి.ఎం. భాస్కర్, శ్రీమతి హైమవతి 17 తేదీ సాయంత్రం కాకతీయ పద్ధతిలో బహిరంగసభలో ప్రసంగిస్తారు. మహాసభలలో భద్రాచలం డివిజన్ జమీందారీలరద్దు తదితర, ఏజన్సీ అభివృద్ధి, నిరుద్యోగ సమస్య, గిరిజన సమస్యల గురించి విస్తృతంగా చర్చించడం జరుగుతుందని జిల్లా సంఘటన కార్యదర్శి గండ్ర సుబ్బారెడ్డి తెలియజేశారు.

"ప్రజల ధన, ప్రాణాలను రక్షించలేని ప్రభుత్వం"

ఫ్రంట్‌తో బంగ్లాకాంగ్రెస్ సంబంధాలవిషయమై పునఃపరిశీలిస్తామని ముఖ్యమంత్రి వివరణ

కలకత్తా, నవంబర్ 10—

పశ్చిమ బెంగాల్‌లోని సామాన్య ప్రజల జీవితాలను, ఆస్తిపాస్తులను రక్షించడంలో నేటి ఐక్యసంఘటన ప్రభుత్వం విఫలమైనదని ఐక్యసంఘటన ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నే డిక్కడ ప్రకటించారు.

శ్రీ ముఖర్జీ పత్రికలవారితో మాట్లాడుతూ పై విషయం తెలియజేశారు. శ్రీ ముఖర్జీ బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షులు కూడా. ఎట్టుండి యిక్కడ జరుగనున్న తమపార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో, ఐక్యసంఘటనతో బంగా కాంగ్రెసు సంబంధాల సమస్యను పరిశీలించనున్నారని కూడా ఆయన తెలిపారు.

ఆయన యింకా యిలా అన్నారు;

"ప్రజల ధన మాన ప్రాణాలను ప్రభుత్వం రక్షించాలి. కాని దురదృష్టవశాత్తు పశ్చిమ బెంగాల్‌లో అ వని జరగడంలేదు. దాగారిక ప్రవర్తనలో ఇలాటి విషయాలో ఇంతకుముందెన్నడూ ఇలాంటి

నాగార్జునసాగర్ ఆంక్షుకట్టులోని సాగు లాయకీ భూములు

పెనాలీల రద్దుకై ప్రభుత్వానికి హుజూరునగరు సమితి కాంగ్రెసు అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, నవంబరు 11— నల్లగొండజిల్లా హుజూరునగరు తాలూకాలో ఎనిమిదవ నంబరు కింద ప్రస్తుతం సుమారు 36 వేల ఎకరాలకు నాగార్జున జలాలతో వ్యవసాయాభివృద్ధి జరుగుతున్నది.

కొన్ని పొరపాటు వలన ఆయకట్టు కిందకు రావలసిన భూములను తీసుకోవడం వలన రైతులు అట్టిభూములను సాగుజలాలతో తరిభూములుగా మార్చి స్వాధీనం చేసుకున్నారు.

ఆయకట్టు కిందికి రావలసిన భూములపై సాగరజలాలు వాడుకున్నందుకు ప్రభుత్వం పెనాల్టీలు విధించి కొన్నిచోట్ల వసూలు చేస్తున్నది.

భూములను పరిశీలించి ఆయకట్టులో చేర్చవలసిన బాధ్యత ప్రభుత్వాధికారులకు వుండగా పెనాల్టీలు విధించడం అసమంజసం అని వెంటనే వమ్మగమైన దిద్దుబాటు చేయించి అటువంటి భూములను ఆయకట్టులో చేర్చి రద్దుచేయవలసిన పెనాల్టీలను రద్దుచేయవలసిని హుజూరునగరు సమితి కాంగ్రెసు కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతూ మెమొరాండం తీర్మానించినది.

కొన్ని పొలాలలోకి నీరు ఎక్కడం లేదు కనుక కరిగి స్లూయిజులను పరిశీలించి అవసరమైన స్లూయిజులను కొని, పునర్నిర్మాణం కాని కాలువలవలసిని కూడ మరొక తీర్మానంలో వారు ప్రభుత్వాన్ని అర్థించారు.

సమావేశానికి శ్రీ గాయల కేశవరావురెడ్డి అధ్యక్షత వహించారు.

కొత్తగా కాల్వలకు నీటి విడుదల

హుజూరునగరు, నవంబరు 11— తాలూకాలో ఎన్నిసార్లు సందర్శించినా వచ్చిన అందరు ప్రదేశ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ అక్కిరాజు రామపేరావు వరదల సంబంధిత రైతాంగం కలుసుకొని పాడు నీటి నీరులకై అర్థిస్తుంది.

గత్యంతరం లేక సూర్యాపేట నుండి ఇంత నీరు శ్రీ బాలకృష్ణ వచ్చినా 15 కు గాని, లేక నెలాఖరునుండి కాని తప్పక సాగు జలాలను 11, 12, 13 వ బ్రాంచులకు వదలగలమని మంత్రిముందు రైతులకు హామీ ఇచ్చారు.

నీటికింద సుమారు 140 వేల ఎకరాలు సాగుకు రాగలవు.

విజయవాడలో భారత్ సేవక్ సమాజ్ వార్షికోత్సవం

విజయవాడ, నవంబరు 11— కృష్ణాజిల్లా విజయవాడ భారత్ సేవక్ సమాజ్ వార్షికోత్సవాలు, పండిట్ నెహ్రూ 81వ జయంతి ఇక్కడి రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాలులో మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య అధ్యక్షతన 14 వ తేదీ సాయంత్రం అరుగంటలపాటు జరుగుతాయి.

శ్రీ నెహ్రూ. పి. వి. మూర్తిరాజు పథకాలను ప్రారంభిస్తారు. పథకాలు పర్యవేక్షణ శ్రీ ఎం. ఆర్. అప్పారావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, కోట పున్నయ్య, వావిలాల గోపాలకృష్ణయ్య, టి. సి. రాజుపుత్రు, ఎర్నేని సుబ్రహ్మణ్యం, బూర్గుల నరసింగరావు ప్రభృతులు ప్రసంగిస్తారు.

అధ్యక్షులు శ్రీ సుందర కనకారావు. కార్యదర్శి శ్రీ కానూరి శివాజీరావు తగు ఏర్పాట్లను చక్కగా కొనసాగిస్తున్నారు.

హిందూపురంలో నాటక పోటీలు

హిందూపురం, నవంబరు 11— రాయలసీమ కళా సమితి, హిందూపురం కాస్మోపాలిటన్ సంఘం ఈ సంవత్సరం డిసెంబరు మాసం చివరి వారంలో తొలి నాటక కళా పరిషత్తు పోటీలు నాటక-నాటక, ఏక పాత్రాభినయంలో రాష్ట్ర స్థాయిలో జరుపనలుచుకుంటిని. హిందూపురం పురపాలక సంఘం ఈ ఏడాది డిసెంబరు మాసంలో వైభవంగా నిర్వహించదలచిన గోల్డెన్ జూబిలీ ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటుచేస్తున్న పాన కామిక, వ్యవసాయిక ఎగ్జిబిషన్ ప్రాంగణంలో మినీ థియేటర్ లో వారి సహకారంతో రాయల కళాసమితి ఈ పోటీలను నిర్వహిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ లోను, ఆంధ్రేతర ప్రాంతాలలోను వుంటూ కళాపోషణ చేయు ఆంధ్ర నాటక సంస్థలన్నీ ఈ పోటీలలో పాల్గొనవచ్చును. డిసెంబరు 30 వ తేదీ బహిరంగ సభలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుంది. పోటీలలో పాల్గొనదలచిన ఔత్సాహిక కళాకారులు తమ నాటక సంస్థల ద్వారా వెంటనే హిందూపురం, రాయల కళాసమితి కార్యదర్శి న్యాయవాది శ్రీ వి. వేణుగోపాలు, లను వివరాలు పొందవచ్చును.

కందుకూరు :

మొన్న ఇక్కడి ప్రభుత్వ కళాశాల అధ్యాపక సమితి ఆధ్వర్యాన ప్రముఖులు శ్రీ టి. కె. కృష్ణమాచారి అధ్యక్షతన సాహిత్య సభ జరిగినది. కాపు లెక్చరర్ శ్రీ అన్నా, వరదలక్ష్మీ నారాయణ "రామాయణార్థ రహస్యం" గురించి ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ ఆర్. ఆనంతపద్మనాభరావు స్వాగతం పలికారు.

అధిక వేతనాలకోసం ఉపాధ్యాయుల ఆందోళన

ఆంధ్రకు చెందిన లక్షన్నర మంది టీచర్లచే నేడే ఒక రోజు సమ్మె

విజయవాడ నవంబర్ 11—

తమ వేతనాల పెంపుదలకోసం ఉపాధ్యాయులు కొనసాగిస్తున్న ఆందోళనలో భాగంగా 12 వ తేదీన ఆంధ్ర ప్రాంతానికి చెందిన లక్షన్నర మంది టీచర్లు "ఒక్కరోజు సమ్మె"లో పాల్గొంటున్నట్లు ఐక్యకార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ పి. శ్రీరామమూర్తి నేడిక్కడ వెల్లడించారు.

ఉపాధ్యాయులు ఆందోళన చేయకలసి వచ్చిన పరిస్థితులను, సమ్మె తీరును శ్రీ పి. శ్రీరామమూర్తి ఈక్రింది విధంగా వివరించి, సమ్మెను జయప్రదం చేయవలసి నదిగా టీచర్లకు విజ్ఞప్తిచేశారు :

"ఆంధ్రప్రదేశ్ లోగల ఉపాధ్యాయుల వేతన వ్యవస్థ ప్రభుత్వం అమోదించిన పోషణకు వ్యవస్థకు ఎంతమాత్రం తగు గుణంగా లేదు. కనీసం ఉపాధ్యాయులు సంపాదించిన విద్యా యోగ్యతలనుబట్టి గాని, చేస్తున్న క్రమబద్ధతగాని వారి జీతంలో ఇవ్వవలసిన ప్రతిఫలానికి పైకాని ఏర్పాటుచేసిన వేతన వ్యవస్థ కానరాదు. అందువలన తమ వేతనాభివృద్ధికి ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి ఆందోళనను కొనసాగిస్తున్నారు.

"1953 లో అప్పటి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన ఏ కమిటీ రిపోర్టు ద్వారా ఉపాధ్యాయుల వేతనాలను కొద్దిగా సవరించారు కాని వేలాది ఉపాధ్యాయులు ఈ వాయిదాలతో పెరుగుల అసంతృప్తిని, నిరాశనే కలిగించాయి.

"తెలంగాణా ఆంధ్రప్రదేశ్ లో విలీనం కాకముందు వారికి ఆంధ్రప్రాంత టీచర్ల కంటె మెరుగైన వేతనాలే వుండేవి. మెట్రిక్ క్రైస్ గ్రాండ్ రేట్ క్రైస్ టీచర్లకు ఆంధ్ర ప్రాంతంలో సమానంగా 40 75, 75-140 స్కేలయితే అదే తెలంగాణా టీచర్లకు 81-140, 130-250 స్కేలు వుండేవి. ఈ సమయంలో తెలంగాణా టీచర్ల స్కేళ్ళకూడా ఆనాటి జీవన వ్యయాలకు సమాంతరం అనుగుణంగా లేవు

"కాని ఆంధ్ర ప్రదేశ్ లోని టీచరందరకు గ్రేడునుబట్టి సమాన స్కేళ్ళువుండాలన్న పేషలెస్సు తీ రెండు గ్రేడులకు టీచర్లకు వరుసగా 45-120, 90-200 స్కేలును బ్రహ్మానందరెడ్డిగారి పే కమిటీ సిఫార్సు చేసింది. ఇదివరకే తెలంగాణా టీచర్లకి నున్న వేతనాలను పెంచి ఆ పెరుగులను ఆంధ్ర ప్రాంతంవారికి విస్తరించి వుండడం పోయి, సమానత్వం పేరుతో తెలంగాణా టీచర్లకు తీరని అన్యాయాన్ని కలిగించింది.

"1961లో ప్రభుత్వం కరువుభత్యం విలీనరణ వేతనాలను అమలుపరిచింది. వీరిని వేతనాల పెంపుదల కింద ఉపాధ్యాయులు గుర్తించడంలేదు. మన్నదాను ప్రభుత్వం బ్రహ్మానందరెడ్డి విన్న విజ్ఞప్తి చేశారు.

ప్రత్యక్ష కర్య జరపాలన్న ఉపాధ్యాయుల ప్రతిపాదన "అకాలమైనదేది, దుస్సహం పూర్వకమైనదాని ముఖ్యమంత్రి విమర్శించారు.

టీచర్ల వేతనాల సవరణపై కొఠారి కమిషన్ సిఫారసులను అమలు జరిపి సమస్యను త్వరిత అభివృద్ధి మందిని ఎదుర్కొనవలసిందిగా తాను ఈవరకే ప్రధాని ఇందిరా గాంధికి వ్రాశానని, ప్రధాని నుంచి ఎత్తు లభించిన్ వేదివున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

అభివృద్ధిమందిని ఈ సమస్యను పరిశీలించిన తర్వాత సిఫారసులను అమలుపరచే విషయాన్ని ప్రభుత్వం తప్పక యోచించగలదని, కాగా ఇట్టి పరిస్థితులో టీచర్లు ప్రత్యక్షకర్య గైకొనడం హానికరమైనదని ఆయన హెచ్చరించారు.

టీచర్ల నిర్ణయం

ఇది ఇలా వుండగా, రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. దాసకృష్ణారెడ్డి, తెలంగాణా ఎయిడెడ్, ప్రయివేటు స్కూలు టీచర్స్ గిల్డుకు చెందిన శ్రీ కె. వి. అయ్యర్ విన్న సంయుక్త ప్రకటనచేస్తూ బుధవారంనాడు ఒకరోజు సమ్మె చేయాలన్న తన పూర్వ నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు.

విజయవాడలో ఆచార్య రంగాకు, శ్రీ కోకా సుబ్బారావుకు పౌరసన్మానం జరిగిన సందర్భంలో శ్రీ రంగాకు సూత్రవస్త్రాలు బహూకరిస్తున్న చైర్మన్ శ్రీ గద్దె పూర్ణచంద్రరావు

చీరాలలో అగ్ని బాధితులకు సహాయం

శ్రీ అక్కల కోటయ్య విజ్ఞప్తి

చీరాల, నవంబరు 11— ఇటీవల చీరాలలో జరిగిన అగ్నిప్రమాదం గురించి శాసనసభ్యులు శ్రీ అక్కల కోటయ్య సభకు ప్రకటనచేస్తూ ఈ కింది విధంగా తెలియచేశారు :

"నేను మా ఇంటికి మంత్రులు వచ్చిన సందర్భంగా ఎట్టి అడ్డంకులను జరుపలేదు. వారి గౌరవార్థం మండుగుండు పాన్నగిని కార్యింపలేదు. ఆ దుర్ఘటన ఎలా జరిగినదో నాకు తెలియదు.

"నేను మా ఇంటికి మంత్రులతో కలిసి చీరాల ఏరియా వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీవారు జరిపిన మీటింగుకు వెళ్ళాను. మీటింగు జరుగుతూ వుండగా ఈ వార్త మాకు తెలియలేదు. మీటింగు విడవ మా తమ్ముని కుమారుడు వచ్చి ఈ విషయం నాకు చెప్పారు. వెంటనే ప్రమాద స్థలానికి వెళ్ళి చూచాను.

"చాల పెద్ద నష్టమే జరిగినది. నిమిషాలలో జరిగిన ఈ ప్రమాదం వలన చాల మంది కట్టుగుడ్డలతోనే బయటకు వచ్చారు. కేవలం ఆస్తినష్టమేకాక, వీరందరు చేసేవి పారిశ్రామికులే కావడం చేత వీరికి ప్రాణాపాయకరమైన పనిగాలు, అనులు, పడుగులు, నూలు, తయారైన బట్టలు మొదలైనవి నష్టమైపోయాయి.

"ప్రభుత్వం వెంటనే తగినసహాయంచేసి వీరికి ఆశ్రయం కల్పించడమేకాక, మన గిడకుకూడా మార్గాన్ని చూపాలి."

కొఠారి కమిషన్ సిఫారసుల అమలుపై ముఖ్యమంత్రి జోక్యం

చేసుకొనాలని శాసనమండలి సభ్యులు శ్రీ వి. రామారావు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 11— ఉపాధ్యాయుల వేతనాలకు సంబంధించి కొఠారి కమిషన్ సిఫారసులపై అమలుపరచడం ప్రభుత్వ బాధ్యతని శాసనమండలి సభ్యులు, జన సంఘ నాయకులు శ్రీ వి. రామారావు విన్నవించిన వ్రతికా ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణా ఆందోళన సందర్భంగా రాష్ట్రం, ప్రత్యేకించి విద్యార్థులు ఈవరకే తమ విలువైన కాలాన్ని నష్టపోయారని, ఉపాధ్యాయుల సమ్మెవలనింగా మరింతగా విద్యాభ్యాస కాలాన్ని వారు కోల్పోయేందుకు సిద్ధంగాలేరని ఆయన వివరించారు.

కొఠారి కమిషన్ సిఫారసులను అమలు జరపాలని కోరుతూ తెలంగాణాలోని ఉపాధ్యాయులు రేపు సమ్మె జరుపనున్నారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని ఉపాధ్యాయుల సమ్మె తప్పించే విధంగా వేతనాల అమలుపై ఉత్తర్వు జారీచేయాలని శ్రీ రామారావు అర్థించారు.

హైదరాబాద్, నవంబరు 11— స్థానిక నెహ్రూ జూలాజికల్ పార్కు ఒక జత ఆఫ్రికన్ జీబ్రాలను, మరొక జత అమెరికన్ కారెమువులను పొందినది.

బందరు రేవులో దొంగతనాలు

పందలకొలది ఎరువుల బస్తాల ముంచివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 11— ఇక్కడి రేవులో దిగుమతి అయిన పరకులను దొంగిలించే ముఠా ఈ వారంలో 1 400 బస్తాల ఎరువులను అపహరించినట్టు చెప్పుకుంటున్నారు.

ఇందులో కొమ్మిది పందల బస్తాలు అర్ధరాత్రివేళ వాడ్రులో నెల్లకట్టిన వాటి మంచి లారీలలో పంపివేశారని అనుకుంటున్నారు.

నాలుగవ తేదీ రాత్రి అయిదు పందల బస్తాల ఎరువులు దొంగిలించినవి దింగీలో సముద్ర తీరంలో కొవులో వున్నట్లు తెలుసుకుని, అవి తెచ్చేందుకు ఇక్కడి బారత మెర్చెన్సు సంస్థకు చెందిన స్టీం లాంచి మీద 2.0 మంది కూలీలతో ఆ ప్రాంతానికి వెళ్ళగా, ఈ విషయం ముందే పసిగట్టిన దొంగల ముఠా ఆ బస్తాలలో మూడు పందల బస్తాలను సముద్రంలోకి త్రోసివేశారని, మిగిలిన రెండువందల బస్తాలను లాంచి మీద వేసుకుని తూలీలతో లాంచి వస్తుండగా, లాంచి సరంగు రేవులో కొత్తగా కట్టిన జెట్టీల వద్దకు రాగానే కూలీలను లాంచి మీద నుంచి దింపివేసి, లాంచిని అవతల వైపు ఒడ్డుకు పోనిచ్చి, లాంచికి కంతచేసి కాలు ఎప్పుకుని లాంచి ని ఆ బస్తాలతో నీటిలో ముంచివేసారని తెలిసినది.

ఈ లాంచి ఇక్కన్నర రూపాయల విలువ కలిగినదని, నీటి నుంచి బయటపడినా కనీసం వంద వేల రూపాయలు నష్టమవుతుందని అనుకుంటున్నారు.

ఈ దొంగతనాలు ఇంత పెద్ద ఎత్తున జరగడం ఆశ్చర్యకరంగా భావిస్తున్నారు.

కడచిన రెండు సంవత్సరాలుగా ఈ రేవులో ఎగుమతి దిగుమతులు లేక వ్యాపారం స్తంభించిపోయి లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టిన రేవు వ్యాపారులు కూలీలు, పడవ సరంగులు, కాపులు మొదలైన వారంతా ఆర్థిక మాంద్యానికి లోనవుతూ, బాధలు పడుతున్నారు.

గత మూడు నెలలుగా ఎగుమతి - దిగుమతి వ్యాపారం ప్రారంభమయ్యే సరికి ఈ రేవుకు సమీపంలోను, అనుకుని వున్న గ్రామాలకు చెందిన కూలీలు, పడవ సరంగులు కాపులలోని కొందరు ఈ ఎగుమతి - దిగుమతి అయ్యే పరకులను తస్కరిస్తున్నట్లు తెలుసున్నది.

ఈ 1.400 బస్తాల విలువ రు. 70 వేల వరకు వుంటుందని చెప్పుకొన్నారు.

ఈ దొంగతనాలను అరికట్టవలసిందే స్థానిక పోలీసులు కాక, ప్రత్యేక సాయుధ పోలీసు దళం కొంతకాలం ఇక్కడ గట్టిగా పని చేయవలసిని, లేకుంటే ఈ రేవులో వ్యాపారం చేయడం ఎలాంటివారికి సాధ్యంకాదని భావిస్తున్నారు.

యార్లగడ్డ గ్రామంలో వైద్యాధికారికి పీడ్కోలు

యార్లగడ్డ, నవంబరు 11— కృష్ణాజిల్లా యార్లగడ్డ ప్రభుత్వ హోమియో ఔషధాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు బదిలీఅయి వెడుతున్న సందర్భంలో యార్లగడ్డ గ్రామస్థులు వారికి గౌరవార్థం పీడ్కోలు సభ జరిపారు.

డాక్టరుగారి నిస్వార్థ సేవలను గురించి పేదప్రజలకు అయిన ప్రదర్శించిన సౌహార్ద దృక్పథం గురించి, హోమియో పద్ధతులు అయనకుగల శ్రద్ధాసక్తులు గురించి ప్రశంసిస్తూ శ్రీయుతులు కొప్పాటి వెంకటనారాయణ, వై. వెంకటేశ్వరరావు సన్మానించారు.

బందరులో చిత్రకళా సంసద్ వార్షికోత్సవం

బందరు, నవంబరు 11— మొన్న స్థానిక కళా సంసద్ వార్షికోత్సవం జరిపినట్లు. రాష్ట్రపతి సభ్యులు శ్రీ కోనేరు సుబ్బమల్లికార్జునుడు అధ్యక్షతన జరిగినది. ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. బోడపాటి సంసద్ గ్రంథాలయం, దాని అభివృద్ధిని గురించి ప్రసంగించారు.

శ్రీ మల్లికార్జునుడు సంసద్ గ్రంథాలయ ప్రారంభోత్సవం చేశారు.

కార్యదర్శి శ్రీ వి. కె. అయ్యావాడ కళా సంసద్ ఈ సంవత్సరం జరిపిన కార్యక్రమాలను వివరించారు.

ఉప కార్యదర్శి శ్రీ పి. రామశేషగిరిరావు వందన సమర్పణం చేశారు.

శ్రీకాకుళంలో కుటుంబనియంత్రణ

70 వేసక్టమీలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, నవంబరు 11— ఇటీవల జిల్లా ప్రయివేట్ ప్రాక్టీషనర్ల సంస్థ అధ్వర్యాన జిల్లా కుటుంబనియంత్రణ శాఖవారు ఒకేరోజున 70 మందికి వేసక్టమీ ఆపరేషను నిర్వహించారు. స్థానిక పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాలలో ఈ శిబిరాన్ని నెలకొల్పారు.

కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ శాఖాధికారి శ్రీ టి. వాగర్థం ప్రారంభోత్సవం చేశారు. జిల్లా ఫ్యామిలీప్లానింగ్ శాఖ అధికారి శ్రీ ఎం. నరసింహస్వామి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి శ్రీ వి. వి. నరసింహమూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ప్రయివేట్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘం అధ్యక్షులు డాక్టర్ మార్కండేయులు, సంఘం సభ్యులు తోడ్పడినారు.

చిలకలపూడి పేరు

కీరపండరీపురంగా మార్చడానికి ప్రయత్నాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 11— ఆంధ్రప్రదేశ్ లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం చిలకలపూడిలో వున్న శ్రీ పాండురంగస్వామి బ్రహ్మోత్సవాలు 18 నుంచి 23 వ తేదీవరకు జరుగుతాయి.

"చిలకలపూడి"అనే పేరును "కీరపండరీపురం"గా మార్చవలసినదిగా స్థానిక మునిసిపాలిటీకి కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.

ఇందులో చిలకలపూడి ప్రజలు, దాల మంది మునిసిపల్ కౌన్సిలర్లు సంతకాలు చేశారు.

శ్రీ హెచ్. కృష్ణారావు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఆకాశవాణి

గురువారం నవంబర్ 13

విజయవాడ

857.4 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు. 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత కిషణ 8.15 ఆంగ్లంలో వార్తలు, 8-30 నాదస్వరం మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥6.30 సెమూరి వసంతి 6.55 సాంఘిక ప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామలక్ష్మి 6.25 వ్యవసాయదారులకు వార్తావసరం, 6.30 చిత్రతరంగిణి, 7.00 తెలుగులో వార్తలు. 7.15 వందేమాతరం, 7.45 లలితసంగీతం, 8 00 ఉభయ కుశల వారి, 8.15 చిత్రతరంగిణి, 8.45 హిందీలో వార్తలు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 లలిత సంగీతం, 10-00 వేమూరి వసంతి, 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 జన గణ మన ప్రసార సమాప్తి

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.35 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీతకిషణ, 7-30 సంస్కృతపాఠము, 7.45 గానమధ 8.15 ఆంగ్లంలో వార్తలు, 8.30 విజయవాడవలె, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వయోలిన్ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 ప్రసార విశేషాలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు 6.15 ఉర్దూలో వార్తలు 6.25 వ్యవసాయదారులకు, 6.30 బాలకిశోర్ 7.00 తెలుగులో వార్తలు, 7.15 పురాణ కాలక్షేపం, 7.30 లలితసంగీతం 8.00 మీకోసం పాటలు, 8.30 చరితయువతం 8.45 జానపద గేయాలు 9.00 ఆంగ్లంలో వార్తలు, 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 జన గణ మన ప్రసార సమాప్తి

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సుగంధసంగీత మ॥ 2.00 క్లారినెట్ 2.10 ఉర్దూలో వార్తలు, 2.50 సుగంధసంగీత్, రా॥ 8.15 రేడియోన్యూస్‌రీల్, 8.25 క్లారినెట్ 8.45 హిందీలో వార్తలు 9.00 చిత్రవధ్య 10.30 జనగణమన ప్రసార సమాప్తి

మద్రాసు—ఎ

410.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 ఆంగ్లంలో వార్తలు. 7.00 వాద్యసంగీతం, 7.30 వృషంగం, 8.45 గీతమంజరి, 10.30 పామాలై, 10.55 ఆంగ్లంలో వార్తలు, 12.15 వాద్యసంగీతం, 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, సా॥ 6.30 సంగీత పాఠము, 6.00 పిరామసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, 6.30 రూపకం, 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 వాద్య సంగీతం 9.25 ఈమాసపువాణి, 10.30 యూనివర్సిటీ అప్ టు డేట్ 11.00 జనగణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వలె, 8.15 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ వలె, 6.30 మహిళామండలి 7.00 తెలుగులో వార్తలు, 7.30 వాద్య సంగీతం. 7.45 చిత్రగానం 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ధ్వనిమంది రిలే 10.15 వాద్యసంగీతం 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 జాతీయగీతం మరియు జన గణ మన, ప్రసార సమాప్తి

"సామాన్య ప్రజలతో సన్నిహిత సంబంధాలు"

జనసంబంధ శాఖ ఉద్యోగులకు శ్రీకాకుళంలో హితవు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, నవంబరు. 11— జిల్లాలో ఫ్రాస్ అనిసెంట్ ఎలిక్ రిలేషన్స్ ఆఫీసు తెర్రిమానిక సమావేశంలో ప్రసంగిస్తూ జిల్లా రెవిన్యూ శాఖాధికారి శ్రీ టి. వాగర్థం, జనసంబంధశాఖోద్యోగులు గ్రామాలలో సమితి ప్రెసిడెంటుతో కేవలం సామాన్య ప్రజలతో సన్నిహితసంబంధాలు ఏర్పరచుకోవలసిని హితవుచెప్పారు.

శరీరకంగా అసమర్థత ఉన్నవారికి, గ్రుడ్డి, సాలు మొదలయిన అంగవైకల్యం ఉన్నవారికి పెన్షనును ప్రభుత్వం కొత్త ఉత్తరువుల ద్వారా వర్తింపచేస్తున్నది. కనుక వారికి తెలియచేయడంగా ప్రచారం తగినంతగా చేయవలసిని కూడా ప్రజానగర్థం విజ్ఞప్తిచేశారు.

ప్రజాభిరుచులను తెలిసికొని పనిచేసిన ఉద్యోగులు విజయమైన జనసంబంధాలు కల్పించుకొనగలరని ఆయన హెచ్చరించారు.

జిల్లా జనసంబంధ శాఖాధికారి శ్రీ టి. ప్రకాశరావు కొందరి స్వాగతం పలికారు.

కావూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజికి ప్రారంభోత్సవం

కావూరు, నవంబరు 11— గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా కావూరులో ప్రభుత్వ జూనియర్ కాలేజికి ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

మంత్రులు సర్వశ్రీ రోండా వారపరెడ్డి, అనగాని భగవంతరావు, పాముర్తిపాటి అంకినీడు ప్రసాద్, కీలం సిద్ధారెడ్డి, కాసవ మందరి సభ్యులు శ్రీ కాసు వెంగళరెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పేడూరి నాగేశ్వరరావు, కాసవసభ్యులు శ్రీ యడం చెన్నయ్య ప్రభృతులు హాజరయారు.

కాలేజి కమిటీ తరపున సర్వశ్రీ తుమ్మల బసవయ్య, వాగళ వెంకటనాయుడు, తుమ్మల నుబ్బారావు, కాలేజి ప్రిన్సిపాల్ అతిథులకు మేళతాళాలతో స్వాగతం చెప్పారు.

గన్నవరం సమితి కాంగ్రెసు కార్యకర్తల సమావేశం

గన్నవరం, నవంబరు 11— ఈ నెల 12 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు గన్నవరం ల్యాండుమార్టుగేజి బ్యాంకి నూతన భవనంలో కృష్ణాజిల్లా గన్నవరం సమితి ప్రాంతం కాంగ్రెసు కార్యకర్తల సమావేశం ప్రెసిడెంటు శ్రీ మూల్బూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరుగుతుందని సెక్రటరీ శ్రీ సుందర వేణుగోపాలరావు తెలియజేశారు.

నల్లగొండ జిల్లాలో రోడ్లనిర్మాణాన్ని పూర్తి చేయడానికి నిధులు

పరిషత్తుచే రు 15 లక్షలు కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, నవంబరు 11— నల్లగొండ జిల్లాపరిషత్తు స్థాయీ సంఘం కలెక్టరు శ్రీ రమేష్ గ్రోవరు అధ్యక్షతన సమావేశం జరిపి సుమారు 30 లక్షల మేరకు జిల్లాలోని వివిధ రహదారుల నిమిత్తం మంజూరు చేసినది.

ప్రస్తుతం ఆయకట్టు ప్రాంతమైన మిర్యాలగూడెం, హుజూరునగరు, కోదాడ సమితి ప్రాంతాలకు 5.25 వేల రూపాయలను కేటాయించి వచ్చే మార్చి వరకు పనులు పూర్తిచేయడానికి ఆదేశాలు ఇచ్చింది.

జిల్లాలో నల్లగొండ జిల్లాపరిషత్తు మంజూరు చేసిన కొంత పని జరిగి అసిస్ట్ పాఠశాల భవనాలు పూర్తి చేయడానికి తమ అమోదం తెలియచేసినది.

ప్రత్యేకంగా తెలంగాణా ప్రదేశంలోని మంజూరీ అయిన వాటి నుంచి కేటాయించినది.

మిల్లర్ల పాత లెక్కలు తిరగదోడే విధానం

శ్రీ కె. రోశయ్య విమర్శ

తెనాలి నవంబరు 11— "గత సంవత్సరంనుంచి ఆంధ్రప్రదేశ్‌లోని రైసుమిల్లర్ల తాలూకు పాత లెక్కలను తిరగదోడి, వేలకువేలు వమూలు విధింపుజరుగుతున్నది. ఒకనాడు ప్రభుత్వం అమోదించి ముగించివేసిన లెక్కలను అకారణంగా తిరగదోడి వమూలను విధిస్తున్నారు. దీనిపై రైసు మిల్లరు ఆందోళన చెంది. వ్యాపారాన్ని నడిపివేయడం మినహా గత్యంతరం లేదని విన్నవించుకొన్నారు అంతవరకు చదివిన ప్రభుత్వవారు దానితో కలిసి ఈ వ్యవహారాన్ని వమంజసంగా అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పరిష్కారం లేకపోగా అక్రమంగా విధించిన వమూలు వమాళ్ళకు జప్తు నోటీసులను జారీచేస్తున్నారు. ఇది అన్యాయం. అసమంజసం. రైస్ మిల్లర్ల సహకారాన్ని పరిశీలించడం కాగలదు" అని కానసమండలి సభ్యులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రముఖులు శ్రీ కె. రోశయ్య వేదిక ప్రకటనలో వివరించారు.

"1965 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన మేరకు ఇంపోర్టెడ్ పుల్ కాస్ట్రాక్టెడ్ రైస్ మిల్లర్లు అమ్మిన బియ్యం జరీదులపై ఆవారు రైస్ మిల్లర్లను ఎమ్మటం వసూలు చేయకుండా ప్రభుత్వమే విరోధించింది. తిరిగి తానాడు అదే ప్రభుత్వం ఆ అమ్మకాలపై వమూలు చేరించడమంటున్నది. ఎక్కడ నుంచి తెచ్చి చెరిచారు?

"ఇంత కాలంగా ప్రభుత్వవారుగా ఈ వ్యవహారం మంతా ఉన్నత స్థాయి సరిహద్దులలో ఉన్నదంటూ లెక్కలను తిరగదోడడం జరిగినా. వమ్ము అనుమానం చేయవున్నారు, రెవిన్యూ బోర్డువారు అలా ఉత్తర్వులు కూడా

కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

కమ్యూనిస్టుల ఓట్లను పరిగణలోకి తీసుకోలేదని శ్రీ మసానీ సూచన

బెంగుళూరు, నవంబర్ 10— వచ్చే పార్లమెంటు సమావేశం సందర్భంలో తమ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం లేక అభిశంసన తీర్మానం వచ్చినపక్షంలో ప్రధాని కమ్యూనిస్టు ఓటును లెక్కలకి తీసుకోవలదని స్వతంత్రపార్టీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. ఆర్. మసానీ ఇన్న ఇక్కడ పేర్కొన్నాడు

కమ్యూనిస్టులతో తనకు ఎటి వంటి సంబంధం లేదని ప్రధాని పేర్కొన్న విషయం ప్రస్తావించి శ్రీ మసానీ పై విధంగా వ్యాఖ్యానించాడు.

లీగడ ఫ్రాన్స్, ఇటలీలో ఇట్టి వందల్నాలలో తాము కమ్యూనిస్టుల ఓటును పరిగణనలోకి తీసుకొనడం లేదని ఆ దేశాల ప్రధానులు ప్రకటించారని శ్రీ మసానీ అన్నారు.

విదేశీ వ్యవహారాలలో ఇండియా కమ్యూనిస్టు శిబిరానికి ఉపగ్రహ రాజ్యంగా వ్యవహరిస్తున్నదని అన్నాడు. కమ్యూనిస్టులతో ఇండియా వాస్తవంగా ముడిపెట్టబడి వున్నదని అన్నాడు.

కేంద్ర ప్రభుత్వంపై అభిశంసన తీర్మానం ప్రతిపాదన గురించి వచ్చే 12వ తేదీన బొంబాయిలో జరిగే స్వతంత్రపార్టీ జాతీయ కార్యవర్గం చర్చించగలదని, ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి కూడా పరిశీలిస్తారని శ్రీ మసానీ తెలిపాడు.

దేశంలో రెండు కాంగ్రెసు పార్టీలున్నాయని, ఒకటి కాంగ్రెసు మరొకటి కాంగ్రెసు మార్క్సిస్టులని అయన అన్నాడు. కాంగ్రెసు మార్క్సిస్టులతో తాము సహకరించమని, మిగిలిన కాంగ్రెసు విషయం వారు విచ్ఛిన్నంచుకొనాలని అన్నాడు.

బిజూ పట్నాయక్‌కు బెయిలు మంజూరు

అవినీతి నిరోధక చట్టం కింద నమోదుచేసిన కేసుల సందర్భంగా

భువనేశ్వర్, నవంబర్ 10— ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్‌కు లంచగూపాయల పై బెయిలును నెడు భువనేశ్వర్ సెషన్ కోర్టు మంజూరు చేశారు.

పోలీసు కేంద్ర కార్యాలయం అవినీతి నిరోధక చట్టం 5 (2) డిపెన్సస్ కింద నమోదుచేసిన కేసుల సందర్భంగా శ్రీ పట్నాయక్ తరపున దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ బెయిలును మంజూరు చేశారు.

దర్యాప్తు అన్నాకమిషన్ సమర్పించిన నివేదిక అనంతరం ప్రభుత్వం ఈ చర్య గైకొన్నది.

లారీ ప్రమాదంలో ముగ్గురి మృతి

అయిదుగురికి గాయాలు : భద్రాచలం సమీపాన దుర్ఘటన

భద్రాచలం, నవంబర్ 11— ఇక్కడకు పది కిలోమీటర్ల దూరంలో ముక్కలి మడుగు గ్రామం సమీపాన పట్టణంపై వస్తున్న ఎనుములతో కూడిన లారీ మడుగు మీదుగాపోయి బోల్తాపడింది. తత్పరిణామంగా ఒక గిరిజన మహిళతోసహా ఆ ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. మరి అయిదుగురికి గాయాలు తగిలాయి.

లారీ డ్రైవరును అరెస్టు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కేసరంపల్లి వద్ద జలమయమైన చెరకుతోటలు

డిసెంబర్‌లో అరబ్ రాజ్యాల శిఖరాగ్ర సభ

రబాత్‌లో జరపాలని విదేశాంగ శాఖ, రక్షణ శాఖ మంత్రుల నిర్ణయం

ఇజ్రాయెల్ స్థావరాలపై ఈజిప్టు విమానాల దాడి

మధ్యప్రాచ్య సంక్షోభం గురించి చర్చించే నిమిత్తం మొరాక్కో రాజధాని రాబత్‌లో డిసెంబర్ 20 నుంచి అరబ్ రాజ్యాల శిఖరాగ్రసభ జరపాలని అరబ్ దేశాల విదేశాంగశాఖ, రక్షణశాఖల మంత్రులు నిర్ణయించారు.

ఈ విషయం నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని తీవ్రతరం చేయడం గురించి గత మూడు రోజులుగా ఇక్కడ చర్చిస్తూ జరుపుతున్న మంత్రులు అయిదు గంటలపాటు తుది సమావేశం జరిపిన తరువాత ఈ నిర్ణయాలను ప్రకటించారు.

ఈ ప్రకటనను మొరాక్కో విదేశాంగ మంత్రి అబ్దుల్ హాడీ బేట్‌లెక్ చేసినట్లు మధ్య ప్రాచ్య వార్తా సంస్థ తెలియజేసింది.

మహాసభలు నిర్వహించడానికి కార్టూమ్ కంటె రాబత్‌కు ఎక్కువ ప్రాముఖ్యతనివ్వడానికి కారణాలను వెల్లడించలేదు.

1967 లో ఆరు రోజుల యుద్ధం తరువాత జరిగిన అరబ్ శిఖరాగ్రసభ కార్టూమ్‌లో జరిగింది.

అమెరికా కొత్త ప్రతిపాదనలు

అమెరికా కొత్త ప్రతిపాదనలు కలిగిన సందేశాలను ఇక్కడి సోవియెట్ రాయబారి ఈజిప్టు ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలుస్తున్నది.

అమెరికా తన ప్రతిపాదనలో ఇజ్రాయెల్‌కు పక్షపాతం ప్రదర్శించినట్లు ప్రభుత్వవర్గాలు తెలియజేశాయి ఈజిప్టు ప్రభుత్వపత్రిక 'అల్ అహ్రం' వెల్లడించింది.

ఇజ్రాయెల్ స్థావరాలపై ఈజిప్టు విమానాల దాడి

సూయెజ్ కాల్వకు తూర్పువైపున గల ఇజ్రాయెలీ స్థావరాలపై నిన్న సాయంత్రం ఈజిప్టు యుద్ధవిమానాలు దాడిచేసినట్లు సైనిక ప్రతినిధి ఒకరు మీడియాకు తెలిపారు.

బాంబర్ విమానాలు బహుశా వర్ధశత్రు స్థావరాలపై దాడిచేసి శత్రువుకు తీవ్ర నష్టం కలుగజేసినట్లు అయన చెప్పారు.

మందు గుండు సామగ్రికి నిన్న అంటు కొని తీవ్ర నష్టం కలిగినదని.

అదే సమయంలో మరికొన్ని ఈజిప్టు విమానాలు క్వాంటారా నగరం ఈశాన్య భాగంపై దాడిచేసి అమిత నష్టం కలిగించినట్లు కూడా అయన తెలియజేశారు.

సూయెజ్ రేవుకు దక్షిణంగా ఈజిప్టు సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ విమానాలు దాడిచేసిన ఎనిమిది గంటల తరువాత ఇజ్రాయెల్ స్థావరాలపై ఈజిప్టు విమానాల దాడి జరిగినట్లు 'రేడియో కైరో'లో సైనిక ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఇజ్రాయెలీ యుద్ధ విమానాల దాడులవల్ల ఈజిప్టు సైనిక స్థావరాలకు అమిత నష్టం సంభవించినట్లు ఇజ్రాయెల్ ఉన్నత సైనికాధికారి ఒకరు చెప్పారు.

ఇరాన్, ఇరాక్‌ల అంగీకారం

పారిస్ అరబ్ నగరి ఇరాన్ విదేశాంగ మంత్రి తమ మధ్య వివాదాలను పరిష్కరించుకొనడానికి సమావేశం జరపాలని ఇరాన్, ఇరాక్ దేశాలు నిర్ణయించాయి.

రెండు ప్రభుత్వాలు వచ్చే వారంలో సమావేశం కాబోవని జోర్డాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

నూఢిల్లీ నవంబర్ 10— జవహర్ లాల్ నెహ్రూ 80 వ జన్మదినోత్సవ సందర్భంగా ఈ నెల 14 వ తేదీన శాంతి నవంబర్ మూడవ వారం మంచి బాలబాలికలు గులాబీ మొక్కలు నాటుతారు

ఆ ఉత్సవానికి ప్రధాని, రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్, ఉపరాష్ట్రపతి హాజరవుతారు. వర్షిక్షుల హోదాలు నాటుతారు

అయిదు వందల "ఎవెరిన్ ఫ్రెస్" రకం గులాబీ మొక్కలను కూడా ఆ రోజు నాటుతారు ఈ మొక్కలను లండన్‌కు చెందిన ఫిన్ కంపెనీవారు బహూకరించారు.

అమెరికా వద్ద 40 వేలకు పైగా అణ్వాయుధాలు

ఒక పత్రిక వెల్లడి

న్యూయార్క్, నవంబర్ 11—అమెరికా తయారుచేసి నిలవచేసిన అణ్వాయుధాలు 40 వేలకు మించి వున్నట్లు ఒక అమెరికన్ పత్రిక పేర్కొన్నది. అధికారవర్గాలు చెప్పే సంఖ్యకు ఇది నాలుగు రెట్లు అధికం.

"టైమ్" అనే పేరుగల ఈ పత్రిక ఈ సమాచారం ప్రచురిస్తూ దేశ వ్యాప్తంగా అణ్వాయుధ స్థావరాలను చూపే ఒక పటాన్ని కూడా ప్రచురించింది.

1985 నాటికి ప్రపంచ జనాభా

493.40 కోట్లు కాగలదిట

జెనీవా, నవంబర్ 11— విశ్వరాజ్య సమితి జనాభా లెక్కల కమిషన్‌కు ఇటీవల అందచేసిన ఒక నివేదిక సమర్పించి 1965 లో 328.90 కోట్లు వున్న ప్రపంచ జనాభా 1985 నాటికి 493.40 కోట్లు అవుతుంది. 2 శాతం వార్షిక రేటు ప్రకారం ఈ పెరుగుదల జరుగుతుంది.

ఈ జనాభా పెరుగుదలకు అయిప్రమాణంలో వచ్చిన పెరుగుదలే కారణమని నివేదిక తెలియపరుస్తుంది

19 వ శతాబ్దం మధ్యకాలం వరకు సగటు ఆయుఃప్రమాణం 35 సంవత్సరాలకు వుండేది. ఈ శతాబ్దారంభంనాటికి అది 50 సంవత్సరాలకు పెరిగింది. 1980 వ సంవత్సరం నాటి ఆయుఃప్రమాణం అభివృద్ధి చెందిన దేశాలలో 69.71 సంవత్సరాల మధ్య వుండగా అభివృద్ధి చెందని దేశాలలో 38.60 సంవత్సరాల మధ్య వున్నది.

ప్రాగ్‌లో సోవియెట్ అనుకూల ప్రదర్శనలు

ప్రాగ్, నవంబర్ 11— 'సోవియెట్ యూనియన్ చిరకాలం వర్ధిల్లాలి' అన్న నినాదాలు నిన్నరాత్రి ప్రాగ్‌వీధులలో ప్రతిధ్వనించినవి.

1968లో చెకొస్లొవాకియాలో రష్యా జోక్యం అనంతరం సోవియెట్ అనుకూల ప్రదర్శనలు జరగడం ఇక్కడి అదే ప్రథమం

పోలీసుల రక్షణతో ఇక్కడి ఒక హోటల్‌లో జరిగిన చెక్-సోవియెట్ స్నేహ సంబంధాల సమావేశం తరువాత ఈ ప్రదర్శన జరిగింది.

ఫిలిప్పీన్స్‌లో ఎన్నికలు

మనిలా, నవంబర్ 11 — తమ దేశానికి ప్రెసిడెంటు, వైస్-ప్రెసిడెంటు, సెనెటర్, కాంగ్రెస్ ప్రతినిధులను ఎన్నుకొనడానికి ఫిలిప్పీన్ ప్రజలు అత్యుత్సాహంతో నిన్న పోలింగ్‌లో పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు అయిన కోటిమంది లో సుమారు 80 శాతం ఓటింగ్‌లో పాల్గొనగలరని అంచనా వేస్తున్నారు.

నిన్న ఉదయం పోలింగ్ ప్రారంభమయింది.

శ్రీ పి. రంగారెడ్డి హైదరాబాద్ తిరిగి రాక

శాసనమండలి అధ్యక్షుడికి విమానాశ్రయంవద్ద ఘన స్వాగతం

హైదరాబాద్, నవంబర్ 11— ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి జపానుకుపైగా విదేశాలలో తమ రెండు నెలల పర్యటనను ముగించుకొని నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చారు.

గత నెల నాలుగు నుంచి 11 వరకు పోర్ట్ ఆఫ్ స్పెయిన్ వద్ద జరిగిన కామన్‌వెల్త్ పార్లమెంటరీ సంఘం సమావేశానికి శ్రీ రెడ్డి హాజరైనారు.

విమానాశ్రయం వద్ద శ్రీ రంగారెడ్డికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, హోమ్ మంత్రి శ్రీ జె. వెంకట్రావు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం, ఆర్థిక మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, ప్రాంతీయ కమిటీ చైర్మన్ శ్రీ జె. చొక్కారావు, అనంతర్యక్ష ప్రతినిధి స్వాగతం పలికారు.

ప్రధాన మంత్రికి కేరళ యువజన కాంగ్రెస్ సమర్థన

కొచ్చిన్, నవంబర్ 11— కేరళ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ కమిటీ ప్రధాన మంత్రికి పూర్తి సహకారాన్ని అందిస్తూ ఒక తీర్మానం చేసింది. భారత దేశాన్ని సోషలిస్టు దేశంగా మార్చడానికి ఆమె చేస్తున్న కృషికి సహకారాన్ని ఆ తీర్మానంలో ప్రకటించారు.

కాంగ్రెస్‌పార్టీలో ఏర్పడ్డ కలహ సంక్షోభాన్ని ఆ కమిటీ చర్చించింది. తీర్మానాన్ని ఆమోదించేందుకు విరసనగా ఎన్నికలు. కొత్త కొడత్తిల్లా యువజన కాంగ్రెసు కమిటీలకు చెందిన అయిదుగురు ప్రతినిధులు సమావేశంనుంచి వాకౌట్ చేశారు.

కాంగ్రెస్ సంస్థ అదర్శాలు, విధానాలు అనుసరించి దృష్ట్యా నేటి వాస్తవత్వంలో విభేదాలు పొడసూపాయని సమావేశం భావించింది.

ప్రధాని ఇందిరా గాంధీ సోషలిస్టు కార్యక్రమాలను బలపరచే విధంగా నవంబర్ 16 న జరిగే కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో చర్చించాలని యువజన సంఘం తీర్మానంలో కోరింది.

అన్నామలై నగరంలో నవంబర్ 14 వ తేదీ నుంచి మూడు రోజులపాటు ద్రవిడ భాషల అభివృద్ధి గురించి చర్చించడానికి జరగనున్న విద్యార్థులకి సింహళం నుంచి ప్రముఖ పండితులు హాజరుకానున్నట్లు చిదంబరం వార్త.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, నవంబర్ 11—

వెండి 1 కిలోగ్రాము	470.00
10 గ్రాములు	4.80

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	520.00
పాలకొల్లులో	500.00
అమలాపురంలో	490.00

ధాన్యం (పాతవి)

అక్కుపట్ల	75 కి. గ్రా.	46.00
నెంబర్లు		—

బియ్యం (పాతవి)

అక్కుపట్ల	100 కి. గ్రా	102.00
నెంబర్లు		128.00

అపరాలు

కందులు	91.00
మినుములు	87.00
పెసలు	76.00
శనగలు	117.00
పేడుశనగగింజలు	—
పేడుశనగపప్పు	—
పేడుశనగనూనె	3.4.50

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగు)

మద్రాసు, నవంబర్ 11—

పేడుశనగపప్పు	147.00
పేడుశనగ నూనె	371.00
పేడుశనగ పిండి	47.00
ఆముదం నూనె	265.00

క్రీడాభిరామం

జైపూర్ క్రికెట్ మ్యాచ్

మొదటిరోజు లంచ్ వేళకు సెంట్రల్ జోన్ 4 వికెట్లకు 84

జైపూర్, నవంబర్ 11— ఇక్కడ సెంట్రల్ జోన్, ఆస్ట్రేలియా జట్టుల మధ్య జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ మ్యాచ్ మొదటిరోజు లంచ్ వేళకు సెంట్రల్ జోన్ నాలుగు వికెట్ల నష్టానికి 84 పరుగులు చేసింది.

నేడు సెంట్రల్ జోన్ టాస్ గెలిచిన అనంతరం బ్యాట్ ఎంచుకుంది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ పంకజ్ ధర్మాని, ప్రేమ్‌నాథ్ ధాటిని తాళలేక ఎదుర్కొనలేక పెవిలియన్ చేరారు.

ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్లు ఇద్దరు అజేయ భాగస్వామ్యతతో ఆడినప్పటికి అయిదు పరుగులకే ప్రేమ్‌నాథ్ బౌలింగ్‌లో అమర్‌జిత్ ఎల్. బి. డబ్ల్యు అయ్యారు.

తర్వాత బ్యాట్ చేపట్టిన పరీక్షిత్ దురాని తన పార్టనర్ పి. సిన్హాతో 26 నిమిషాలపాటు ప్రేమ్‌నాథ్ ధాటిని ఎదుర్కొనగలిగారు. అనంతరం మెయిడన్ స్థానిక శాలోరీ వచ్చారు. కాగా మొదటి గంటలో స్కోరు 38 పరుగులకు చేరింది.

లంచ్ వేళకుముందు మెలెట్ బౌలింగ్‌లో పి. సిన్హా, ఎ. శర్మ, మెయిడన్ బౌలింగ్‌లో హనుమంతసింగ్ అవుట్ కావడం జరిగింది.

స్కోరు వివరాలు: సెంట్రల్ జోన్, మొదటి ఇన్నింగ్స్: లక్ష్మణ్‌సింగ్ (ఎల్. బి. డబ్ల్యు) 6. పి. సిన్హా 14. పరీక్షిత్ దురాని (బ్యాటింగ్) 33. ఎ. శర్మ, హనుమంతసింగ్ 13. విజయ్ యాదు (బ్యాటింగ్) 11. ఎక్స్‌ట్రాలు 3.

వికెట్ల పతనం: 1.10, 2.41, 3.41, 4.69.

బౌలింగ్: మెయిడన్: 10—2—28—1. ప్రేమ్‌నాథ్: 9—2—24—1. కాపోలి: 6—3—5—0. మెలెట్: 7—0—24—2.

సింహళం జట్టుపై థాయ్‌లాండ్ గెలుపు

సిలోన్‌లో జరిగిన ఎగ్జిబిషన్ బ్యాడ్మింటన్ పోటీలో

కొలంబో నవంబర్ 11— థాయిలాండ్ తన మ్యాచ్ రెండవ రౌండులో సింహళంపై 9.0 స్కోరుతో ఘనవిజయం సాధించిన థాయ్‌లాండ్ బ్యాడ్మింటన్ జట్టు, నిన్న రాత్రి హిల్టన్ కాపిటల్ స్టాండవద్ద జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో 3.0 స్కోరుతో సింహళంపై మరొకసారి గెలుపొందింది.

రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ "ఆంధ్రశ్రీ" పోటీలు

విజయవాడ, నవంబరు 11— ఇరువదిమూడవ రాష్ట్ర వెయిట్‌లిఫ్టింగ్ "ఆంధ్రశ్రీ" శరీరసౌష్ఠవం పోటీలు వచ్చేనెల ఎనిమిది, తొమ్మిదవ తేదీలలో విజయవాడలో విశాఖపట్నం జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ సంఘం ఆధ్వర్యాన జరుగుతాయని సహాయ కార్యదర్శి యు. ఎస్. నారాయణరావు తెలియజేశారు.

పోటీలలో ఉత్తీర్ణులయిన పోటీదారులను కటక్‌లో వచ్చే జనవరి 14 నుంచి 18 వ తేదీ వరకు జరిగే జాతీయ పోటీలకు రాష్ట్ర ప్రతినిధులుగా పంపుతారు.

ఇండియా కామన్‌వెల్త్ యూనియన్ కార్యవర్గం అధ్యాం. దీపోత్సవ ప్రదర్శనలో మిన వరీయం బహిష్కరిస్తూ జారీ చేసిన ఉత్తరువులను విరమిస్తూ నవంబర్ తొమ్మిదవ తేదీన జరిగిన సమావేశంలో తీర్మానించినట్లు బెంగుళూరు వార్త.

క్రికెట్ క్రీడాకారులకు బాంబే డైయింగ్ అవార్డులు

ఇండియా, ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్‌లో

బొంబాయి, నవంబర్ 11— ఇండియా-ఆస్ట్రేలియా క్రికెట్ టెస్ట్ సిరీస్‌లో ప్రతిభను కనపరచినవారికి బాంబే డైయింగ్ అవార్డులను బహూకరిస్తారని ఈ కంపెనీ డైరెక్టరు శ్రీ కునవాడియా మొన్న పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

ఈ అవార్డులకు క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆమోదం వుంటుంది.

టెస్ట్ మ్యాచ్‌ల రెండు జట్టులలోని ప్రముఖ బ్యాట్స్‌మన్‌లకు వెయ్యి రూపాయలు బౌలింగ్ ప్రతిభను కనపరచినవారికి వెయ్యి రూపాయలు, విశిష్టమైన వర్ధర్లకు మరొక వెయ్యిరూపాయలు బహూకరిస్తారు.

ఇంతేకాకుండా టెస్ట్ సిరీస్ అంతంలో ప్రముఖ ఇండియన్ క్రికెటరుకు, ఆస్ట్రేలియా క్రీడాకారునికి చెరొక 15 వందల రూపాయల ప్రత్యేక బహుమతిని ప్రదానం గావిస్తారు.

వెనుకబడిన తరగతుల కమిషన్ పర్యటన

నల్లగొండ, మంగల్ జిల్లాలలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11— ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమిషన్ ఈ నెల 15 నుంచి 17 వరకు నల్లగొండ, వరంగల్ జిల్లాలలో పర్యటిస్తుంది.

నల్లగొండలో 15 వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, వరంగల్లులో 16 వ తేదీ ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు, తిరిగి సాయంత్రం మూడు గంటల నుంచి నాలుగున్నర వరకు ప్రజల నుంచి అభ్యర్థనలను స్వీకరిస్తారు.

ఆకర్షణీయమైన షరతులపై నగలపై అప్పులు

కొద్ది పెట్టుబడులతో ప్రారంభించబడిన సిండికేట్ బ్యాంక్ పెద్ద బ్యాంకుగా రూపొందింది. సామాన్య వ్యక్తికికూడ అందుబాటులో వుంది.

ఆకర్షణీయ షరతులపై కొద్ది మొత్తములపూడ బంగారం—నగలపై అప్పులు, అన్ని తరగతుల ప్రజలకు బ్యాంకింగ్ సదుపాయములు కలుగచేయడమైనది.

మా ఏలూరు బ్రాంచిని సంప్రతించండి

సిండికేట్ బ్యాంక్

1034/1/16, బడేటివారివీధి,
పవర్‌పేట, ఏలూరు-1.
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.

సిండికేట్ బ్యాంక్

పతి బాంకింగ్ అవసరమునకు ప్రతివారి బ్యాంక్
హెడ్ ఆఫీసు : మంగళూరు
పైనూరు రాష్ట్రము

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ

జ్ఞాపకముంచుకోండి

నవంబరు

రెడ్‌క్రాస్ మాసము

సాంఘిక సేవా సంస్థలలో రెడ్‌క్రాస్ దేశంలో ప్రధానమైనది. విపత్తుబాధ ప్రచారాభివృద్ధికి మీ రిచ్చే మద్దతుపై ఆ సంస్థ ఆధారపడివున్నది.

ఉదారంగా విరాళాలీయండి.

సభ్యుడుగా చేరండి

ఇంకా మీ రే విధంగా సహాయం చేయవచ్చునో మీకు సమీపంలోనే వున్న రెడ్‌క్రాస్ శాఖ తెలియజేస్తుంది

స్టల దాతలు : "ఆంధ్రజ్యోతి" విజయవాడ.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2, Editor : Narla Venkateswara Rao.

దయాబిటిస్ (చక్కెర వ్యాధి) రోగులకు ఆఖరి అవకాశం :

శ్రీ ఎస్. ఎం. కాద్రి విజయవాడలో నవంబరు 11 రాత్రి 7 గం॥ నుంచి 16 నవంబరు ఉదయము నుండి 20 నవంబరు వరకు (9 రోజులు మాత్రమే) గోదావరి రైల్వే స్టేషను ఎదురుగా వున్న హోటల్ అప్పరలో సమాలోచన చేస్తారు.

—: అన్నం — పలహారాల విషేధం లేదు :—

దయాబిటిస్ నయం చేయబడి పంచపారంపర్యా వస్తున్న మహత్తర విధానమును పొందే ఈ ఆఖరి సువర్ణకాలమును జారవిడవకండి.

సంప్రదించు వేళలు : ఉ॥ 9 నుండి 1 గం॥ సా॥ 4 నుండి రాత్రి 7 గంటల వరకు, ఆదివారం కూడా పై వేళలలోనే సంప్రదించవచ్చు.

ఎం. ఎస్. పాషా, మేనేజరు. ఎస్. ఎం. కాద్రి,
H.O. హైదరాబాద్-23 మోడరన్ కేర్ ఫోన్: 4532) గవర్నరు పేట. విజయవాడ-2.

Suvarna.

సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికితే ఇంకే ఇతర పౌడర్‌తో 2 సార్లు వుతికిన దానికంటె ఎక్కువ తెల్లదనం బట్టకు కలుగుతుంది

ఈ శోధన చేసి చూడండి

2 వస్త్రంగా మారిన దుస్తులను తీసుకోండి. వాటిలో ఒక దానిని ఏ వుంకే పౌడర్‌లోనైనా వుతకండి. తరువాత దానిని మరల వుతకండి.

ఇప్పుడు మరియొక దుస్తును ఒక్కసారే వుతకండి సూపర్ సర్ఫ్‌లో (3 పెద్ద చెంచాల నిండుగా ఒక టాల్చీదు నీళ్లలో అనుకూలం.)



సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి వుతికిన వస్త్రము దానికి పోటీయైన ఇతర ఉత్పత్తులలో రెండు పార్టు వుతికిన వస్త్రముల కంటె ప్రాముఖ్యంగా అత్యంత తెల్లదనాన్ని కలిగియున్నవని విపులమైన లేబొరేటరీ శోధనలు మరల మరల నిరూపించాయి. రెండవ రకమును కోరకండి. భారతదేశమందలి ప్రముఖ బ్రాండ్ : సూపర్ సర్ఫ్ అడగండి. (సూపర్ సర్ఫ్ అనే గుర్తుగల ప్యాకెట్‌లోను, ప్యాకింగ్‌లోను మాత్రమే అమ్మబడుచున్నది.)

సూపర్ సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపుచేసే పౌడర్‌నూ చేర్చక్కర్లేదు.)

లింటాస్-SU.81-1457 హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి